VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

ప్రజలకు మున్నవి!
గత నాలుగు సంవత్సరములనుండి మీమన్ననల బడసిన
రవీంద్రా రెస్టారెంటు
ఇప్పుడు అనేక నూతన పద్ధతులతో నడపబడుచున్నది.
1 వ క్లాసులో (First Class) భోజనంతో
స్వీటు ఉచితముగా సప్లయి చేయబడును.
M. N. A

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : గురువారం; జూన్ 4, 1953 ★ సంచిక 78

నూతనపద్ధతులు: తగ్గింపుధరలు పూటకు 0-10-0 మాత్రమే
అరవిందా రెస్టారెంటు
శుచికరమైన భోజనం ప్రజల సౌకర్యాల దృష్ట్యా
తగ్గింపు రేట్లకు పెట్టబడుచున్నది
మతరమంచదులు, గదులు అద్దెకు ఇవ్వబడును.
అరవిందా రెస్టారెంటు
ప్రకాశంరోడ్డు :: విజయవాడ-2
M. N. A

శాసనసభ్యులలో అధిక సంఖ్యాకులు విజయవాడకోరుతున్నారు

రాజధాని నిర్ణయ సమావేశంలో భద్రాచలం ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ బాపన్నదొర స్పష్టీకరణ

రహస్య ఓటింగు పద్ధతి ద్వారా నిర్ణయించాలని విజ్ఞాపన

['విశాలాంధ్ర' విలేఖరి]

మద్రాసు, జూన్ 3

"నేను పలువురు శాసన సభ్యులతో మాట్లాడాను. వారిలో అత్యధిక సంఖ్యాకులు విజయవాడే రాజధాని కావాలంటున్నారు. మనం రహస్య ఓటింగు తీసుకుని, దేనికి మెజారిటీవస్తే దానిని ఏకగ్రీవ నిర్ణయంగా ఆమోదిద్దాం." అంటూ భద్రాచల నియోజకవర్గ ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ బాపన్న దొర నేడు ఆంధ్ర శాసనసభ్యుల సమావేశంలో సూచన చేశారు.

నేడు తిరిగి సమావేశం ప్రారంభమైనపుడు శాసనసభ్యులైన మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ సి. వి. కె. రావు (కమ్యూనిస్టు) గారు ఇలా ఉపన్యసించారు:

"విజయవాడను కోరేవారికి అసలు విజయవాడ కావాలని లేదని, వారు విశాఖపట్టణాన్ని కోరుతున్నారని తిమ్మారెడ్డిగారన్నారు. అది వాస్తవం కాదు. నిజానికి కర్నూలు కావాలనే వారికి విశాఖపై దృష్టివుంది. తిమ్మారెడ్డిగారు అబద్ధాలాడుతున్నారు.



శ్రీ సి. వి. కె. రావు

ఈనాడు మనకు ఆంధ్రదేశ ఐక్యతకు దోహదంచేసే రాజధాని కావాలి. కాంగ్రెస్‌పార్టీ ఈ విషయంలో రాజకీయ దక్షత చూపలేకపోయింది. బురదలోకి దిగబడింది. కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపార్టీలు కర్నూలు విషయమై చేయనున్న రహస్య ఓటింగు ఏమిటి? 90 ఓట్లు కర్నూలుకు వున్నవని ప్రగల్భాలు కొడుతున్నారు. మెజారిటీ సభ్యులను, ప్రకాశంగారిని బుట్టలో వేసుకోడానికి ఉద్యమించారు.

పరిపాలనా సౌలభ్యంకల రాజధానిని మనం నిర్ణయించాలి. బాగోగులను ఆలోచించి రాజధాని నిర్ణయం చేయండి. మీరు చివరి నిముషంవరకు రాజధాని నిర్ణయం చేయలేకపోయారు. చివరికి పిల్లిమెడలో గంట ఎవరు కడతారు అనేసమస్య వచ్చింది. సంకీర్ణ మంత్రివర్గానికి స్థిరత్వం లేకపోయింది. ప్రకాశంగారి నిత్తిపై ఆ బాధ్యత వుంది. ప్రకాశంగారి నాయకత్వాన కాంగ్రెసువారు దాక్కుంటున్నారు.

"అవమానకరం"

పట్టణాలను అభివృద్ధి చేయడానికి పద్ధతి ప్రణాళికలుండాలి గాని, రాజధాని పట్టణాలను అభివృద్ధి చేయకూడదు. హిమాలయ శిఖరాలను అధిరోహిస్తున్న ఈ రోజులలో ప్రకాశంగారి ఆధ్వర్యాన కర్నూలును నిర్ణయించటం అవమానకరం. విజయవాడే రాజధానికి అన్నివిధాలా అనువైంది."

ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ వై. విశ్వనాథరావుగారు మాట్లాడుతూ కర్నూలు సూచనలో స్వార్థంకాని, అకాశవాదం గాని, గుప్తత్వం గాని వున్నాయి. విశ్వనాథంగారు స్వార్థపరులు శాసనంగానే కర్నూలును సూచించారన్నారు. ఎంతో గొప్ప ప్రాణత్యాగం [illegible]

కాంగ్రెసుపు గోరీ

శ్రీ కాటంరెడ్డి రాజగోపాలరావుగారిలా ఉపన్యసించారు:

"శాంతి సాధానికి పంగనామాలు ఎక్కువ అన్నట్లు కర్నూలును ఏవో వాదనలతో సమర్థించుకుంటూ జాతికి అవమానకరమైన నిర్ణయాలు చేస్తున్నారు. కామెర్లరోగికి ప్రపంచమంతా పచ్చగా కనబడేట్లే వుంది వీరి పరిస్థితి. ఏవ్యక్తి ఏప్రతిపాదన చేసినా రాజకీయ పార్టీలతో ముడిపెడుతున్నారు. ఆంధ్ర కాంగ్రెస్ అధిష్టాన దేవతలు, కడంలో ఎవరు కాంగ్రెసును అపఖ్యాతిపాలుచేశారో వారే ఆంధ్రలో కాంగ్రెసుకు గోరీ కడుతున్నారు. తిమ్మారెడ్డిగారు, ప్రకాశంగారు ఈ ద్రోహానికి ఎందుకు ఒడిగడుతున్నారో ఆలోచించాలి.

మన దేశంలో లోగడ రాజధానితగాదాలుండేవి. ఇండోరులో తగాదా వచ్చినపుడు, ఆరు నెలలు ఒకచోట 6 నెలలు మరొకచోట రాజధాని పెట్టాలని నిర్ణయించారు. అటువంటి గతే మనకివుదు పట్టనున్నదా?

లండన్, మాస్కోనగరాల సామ్యమునకు పనికిరాదు. అవి వాటంతట అవి అభివృద్ధి అయ్యాయి. రాజధాని కావటానికి రాజకీయ కేంద్రంగా వుండాలి. వ్యాపార కేంద్రంగా వుండాలి. లేకపోతే అభివృద్ధికాదు. కర్నూలుకు ఈ అవకాశాలులేవు. విజయవాడకే వున్నవి. తిమ్మారెడ్డిగారు కర్నూలులో కూనిలు జరుగుతున్నదని అపఖ్యాతికరమైన ప్రసంగం చేశారు. కర్నూలులో రాజధాని వుండటంవల్ల లాభపడే వెలగపూడి రామకృష్ణగారు ఈ సూచన చేశారా?

తిమ్మారెడ్డిగారి ఆధ్వర్యాన కాంగ్రెసు ఉన్నప్పుడే సర్కారులో కాంగ్రెసు అపఖ్యాతి పాలయింది. అప్పుడే కాంగ్రెసు సేవాదళాలనే [illegible]

తొల్వాసు. రాజాజీకి జాయకత్వం కట్టబెట్టడానికి లోక్ పార్టీ చేసిన తంత్రులను ప్రజలు మర్చిపోలేదు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు

రాయలసీమలో క్షామంవచ్చినపుడు సర్కారు ప్రజలతోడ్పడ్డారు. రాయలసీమ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ చెప్పింది కృష్ణ ఆనకట్టకు క్రమాదం వస్తే దానిని పూడ్చ నవసరం లేదని చిట్టా నుబ్బారాయుడు గారు అన్నారు. వీరేవా ఆంధ్ర ప్రజల ఐక్యతకు దోహదం చేసేది?

ఆరని అగ్ని

కర్నూలు నిర్ణయం ఆరని అగ్నిగా మారని గాయంగా నిలిచిపోతుంది. దీనిని త్రోసిపుచ్చి, జాతి క్షేమానికి ఉపకరించేట్టు విజయవాడ నిర్ణయించాలి."

కె. వరదాచారిగారు (కాంగ్రెసు) ఇలా అన్నారు:

"ఇవాళ చర్చలలో కొంత ఉడుకుతగ్గింది. విజయవాడను రాజధాని చేయకపోతే, అల్లకల్లోలం కస్తుందన్నారు. అలాగయితే, 100 పనక్షత్రాలయినా వస్తారు. విజయవాడలో కమ్యూనిస్టులకు పెద్దగా పలుకుబడిలేదు. కడప, కర్నూలు, అనంతపురం ఏదో ఒకచోట పెట్టాలి.

(మిగతా 4 వ పేజీలో)

ఇండోనీసియాలో మంత్రివర్గం రాజీనామా

హేగ్, జూన్ 2

ఇండోనీసియా మంత్రివర్గం రాజీనామా చేసినట్లు, అధ్యక్షుడు సోకర్నో దానిని అంగీకరించినట్లు ఇండోనీసియా వార్తా సంస్థ తెలియజేస్తూంది.

ఇప్పటి మంత్రివర్గంలో నేషనలిస్టులు మస్జూమీ (ముస్లిం మత) పార్టీలు మాత్రమే ఉన్నాయి. 1952 ఏప్రిల్‌లో ఈ మంత్రివర్గం ఏర్పడింది.

చిన్నదైన సంయుక్త ముస్లింపార్టీ గత నెలలో ఈ మంత్రివర్గం మంత్రివర్గంలో మరుకారంచేయ నిరాకరించింది. సాంఘిక సంక్షేమమంత్రి సోక్రోమిసోటోరాజీనామా నిచ్చారు. కాని ఈ నిర్ణయంవల్ల అప్పటి మంత్రివర్గంలోని మెజారిటీసంఖ్యకు నష్టం ఏమీ కలగలేదు.

చైనాఅడుగుజాడల్లో ఇండియా పాకిస్తాన్‌లు

పాల్‌హాఫ్‌మన్ హెచ్చరిక

న్యూయార్క్, జూన్ 2

కమ్యూనిస్టు చైనా మార్గాన్ని ఇండియా పాకిస్తాన్‌లు అనుసరించకుండా ఉండాలంటే, వాటికి విరివిగా సహాయం చేయాలంటూ, యూరప్ పరిశీలకుడు పాల్‌హాఫ్‌మన్, "సిట్టన్సు" అనే ఒకపత్రికలో ఒక వ్యాసం వ్రాశాడు.

"నూరుకోట్ల డాలర్లను కనుక పంచవర్ష ప్రణాళికకై 1945 లో ఖర్చుపెట్టి యుండినట్లయితే చైనాలో కమ్యూనిస్టు విజయం సాధ్యపడి యుండేదికాదు.

"ఇండియా పాకిస్తాన్‌లు తమ ప్రజాతంత్రపద్ధతిని విజయవంతం చేయడానికి తాపత్రయ పడుతున్నారు. 1945 లో చైనా ఎక్కడుండో 1858 లో ఇండియా పాకిస్తాన్ లున్నాయి" అని పాల్ హాఫ్మన్ వ్రాశాడు.

ఆగ్నేయ ఆసియాలో తిరుగుబాట్లు తగ్గినవట

స్టీవెన్సన్ ప్రకటన

కెయిరో, జూన్ 2

సూయజ్ కాలువ విషయమై ఆంగ్లో - ఈజిప్టు యుద్ధం తగాదా త్వరలోనే పరిష్కారం గావచ్చునని ప్రముఖ అమెరికా రాజకీయవేత్త అడ్లాయ్ స్టీవెన్సన్ ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియ జేశారు. తనకా విషయంలో విశ్వాసం వుందని స్టీవెన్సన్ చెప్పాడు.

మధ్యప్రాచ్య పరిణామాలను గురించి మాట్లాడుతూ "ఇక్కడ ఇజ్రాయిల్ అరబ్ దేశాలున్నాయి, విభేదాలున్నా ఒక ఒడంబడికకు చేరుకొని కొనసాగే మార్గంచూడాలి" అన్నారు స్టీవెన్సన్ అన్నారు తన పాలనుభూతి ఏ ఒక ప్రత్యేక పక్షానికీ లేదన్నారు. ఇజ్రాయిల్, సామ్రాజ్యాన్ని నిర్మించ దలచుకోందేమ ప్రశ్నకు "నేనవసరంగా గాథరా పడటంలేదు" అన్నాడు.

ఆగ్నేయ ఆసియా గురించి అడిగినప్పుడు. "తిరుగుబాట్లు, విప్లవాలు, స్వాతంత్ర్యసంపాదన పక్కకు బట్టాయి. అంటే, తిరుగుబాట్లనూ, విప్లవాలనూ ఓడించవలసిన విషయంకూడా వెనక్కి బట్టింది.

"ఇప్పుడక్కడ ఎక్కువ ఆత్మవిశ్వాసం కన్పించుచున్నది. అక్కడ పరిష్కారించాలని సాంఘిక ఆర్థిక విషయాలంటూ ఏమీలేవు."

సస్యా ఎగుమతులమీద ఆధారపడిన ఆర్థికవిధానంమారిందని తలచనాదనీ, అయినా యుద్ధం పెట్టనే కష్టం దని తాను నమ్మడం లేదని స్టీవెన్సన్ అన్నాడు.

మధ్యప్రాచ్యంలో అమెరికా మరింత అభిరుచి చూపెట్టాలని స్టీవెన్సన్ అన్నాడు. ఇజ్రాయిల్‌పట్ల అమెరికా విధానం మారలేదని స్టీవెన్సన్ అన్నాడు.

యూనిపికు వెళ్ళే ముందు లెబనాన్, జోర్డాన్, సిరియా, ఇజ్రాయిల్‌ను స్టీవెన్సన్ సందర్శించుతాడు.

విజయవాడలో ఇరుపురి మృతి

విజయవాడ, జూన్ 3

నిన్న ఈ పట్టణంలో పడదెబ్బలవ ఇరువురు వ్యక్తులుమరణించారు. రైల్వే పార్సిల్ ఆఫీసులో పనిచేస్తున్న కృష్ణమాచార్ అనే 22 సంవత్సరాల యువకుడునిన్న మధ్యాహ్నం 3 గంటలకు మరణించాడు.

అబ్బూరు లక్ష్మీనరసింహారావు గారనే మరో 46 ఏండ్ల వ్యక్తి (పట్టణ కాంగ్రెసు కమిటీ సభ్యుడు) నిన్న సాయంత్రం 7 గంటలకు పడదెబ్బకలవ మరణించాడు.

తమ నాయకుల నిర్ణయం పట్ల కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు సభ్యుల అసంతృప్తి: 'మెయిల్' పత్రిక కథనం

మద్రాసు, జూన్ 3

విజయవాడలో కోపోద్రిక్తులైన ప్రజలు ప్రకాశం పంతులుగారి విగ్రహాన్ని ధ్వంసంచేస్తారన్న అనుమానంతో పోలీసులు విగ్రహంచుట్టూ కాపలా కాస్తున్నారన్న వార్త మద్రాసు రాజకీయవర్గాలలో కలవరం పుట్టించిందని "మెయిల్" పత్రిక రాజకీయ విలేఖరి ఆ పత్రికలో వ్రాస్తున్నాడు.

మద్రాసులోని నేటిఆంధ్రరాజకీయ వాతావరణాన్ని గూర్చి యింకా యీ క్రింది హంశాలను తెలుపుగున్నాడు:

ఆంధ్రలో ముఖ్యంగా కోస్తా జిల్లాలలో ప్రజాభిమానాన్ని చాల అధికంగా చూరగొన్న ప్రకాశంగారిపట్ల నేటి ప్రజలింత అసంతృప్తి చెందారంటే కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు శాసనసభ్యులు తమ కర్నూలు నిర్ణయ ఫలితంగా ప్రజల అభిమానాన్ని పూర్తిగా కోల్పోయారని ఇక్కడ భావించబడుతున్నది.

మొన్నటి కంటే నిన్నటి సమావేశానికి చాల తక్కువమంది హాజరయ్యారు. ఇందులోచాలామంది ఆంధ్ర ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా తమ నాయకులు చేసిన నిర్ణయానికి అసంతృప్తిపడి రాలేదని భావించబడుతున్నది.

నిన్నటి ఉదయం సమావేశం 250 నిముషాలు జరిగినప్పటికీ శ్రీ చంద్రపుల్లారెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు మాత్రమే మాట్లాడడం జరిగింది.

గఫార్ ఖాన్ విడుదలకోసం ఆందోళన

పెషావర్ జిల్లాలో సంతకాల సేకరణ

లాహోర్, జూన్ 2

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 1948 లో డిటెయిన్ చేయబడ్డతరువాత మొట్టమొదటిసారిగా ఆయన విడుదల కోసం పెషావర్ జిల్లాలో ఉమార్ ప్రాంతంలో ఆందోళన ప్రారంభమైంది.

గఫార్ ఖాన్‌ను విడుదల చేయాలని పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీకి ఒక మెమొరాండం సమర్పించేందుకు సంతకాలను సేకరించుచున్నారు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ విడుదలకోసం "శాంతియుతంగా, అహింసాయుతంగా జరుగుతున్న ఉద్యమంలో ఈ సంతకాల సేకరణ మొట్టమొదటి చర్యగా" పరిగణించబడుతున్నది.

గుంటూరు, మంగళగిరి తణుకులలో హర్తాల్

కర్నూలు ప్రతిపాదనపట్ల తీవ్ర నిరసన ప్రదర్శనలు

గుంటూరు, జూన్ 3

కర్నూలు రాజధానిగా చేయాలనే ప్రతిపాదనకు నిరసనగా నేటి ఉదయంనుండి గుంటూరు పట్టణమంతా బ్రహ్మాండమైన ప్రదర్శనలు ప్రారంభమైనాయి. నగరంలో పూర్తి హర్తాల్ జరుపబడింది. కార్మికులు పనులుకట్టిపెట్టి పెద్దఎత్తున ప్రదర్శనలు చేస్తున్నారు.

కెండిక్టాట్లు, దుస్తుల దుకాణాలు, వివిధ వర్తక సంస్థలు, బ్రాడీపేట, అరండల్ పేట మొదలగు ముఖ్య ప్రాంతాల లోని దుకాణాలు అన్నీ మూసివేయబడినవి.

తెల్లవారు జామునుండి హర్తాల్‌ను గురించి నగరమంతా మైక్ ప్రచారం జరిగింది.

ఉదయం 8 గంటలకు మునిసిపల్, జూట్, లాగుడుబండ్లు కార్మికులు బ్రహ్మాండమైన ఊరేగింపు జేపట్టారు. పట్టణమంతా చాలా కోలాహలంగా ఉంది. అన్నిచోట్ల గుంపులు గుంపులుగా ప్రజలుచేరి కాంగ్రెసు - ప్రజాసోషలిస్టు నాయకులు రాజధాని విషయంలో చేసిన ద్రోహం గురించి చర్చించుకుంటున్నారు.

వివిధ సంస్థలనుండి మద్రాసుకు టెలిగ్రాములు వర్షం కురిపించబడుతున్నవి.

సాయంత్రం పెద్ద బహిరంగసభ జరుపుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.

అనుబాటులోవుండే విజయవాడలోనే నెలకొల్పాలని పట్టణ యువకులు, వర్తకులు, పౌరులు బజారువెంట నినాదాలిస్తూ ఊరేగింపు తీశారు.

రాజధానిని ఆంధ్రదేశంలో అందరికీ అనువైనదిగా ఏర్పరచాలని ప్రకాశంగారు పదేపదే చెప్పారు. ఆ విధంగా చేయని నాయకులు, పార్టీలకు ఇక భవిష్యత్తు మాత్రం ఉండబోదని మనవి."

పై టెలిగ్రాము అసెంబ్లీ సమావేశానికి అధ్యక్షత వహించియున్న శ్రీ ప్రకాశం పంతులు, ప్రముఖ కోటయ్య, తిరుమల నాగిరెడ్డిగార్లకు పంపబడినది.

తణుకులో పూర్తి హర్తాల్

తణుకు, జూన్, 3

కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలు రాజధానిని కర్నూలుకు తరలించుకు పోయేందుకు పన్నిన కుట్రకు నిరసనగా, తణుకు (ప. గోదావరి) లో ఈరోజు పూర్తి హర్తాల్ జరిగింది.

ఈహర్తాల్‌ను విచ్ఛిన్నం చేసేందుకు స్థానిక ప్రజాసోషలిస్టులు ప్రయత్నించారు. కాని లాభంలేకపోయింది. హర్తాల్ జయప్రదంగాసాగింది. (వి.వి.)

మంగళగిరిలో సంపూర్తిగా హర్తాల్

మంగళగిరి, జూన్ 3

రాజధానిని కర్నూలును ప్రతిపాదిస్తూ కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, లోక్ పార్టీలు అవలంబించిన వైఖరికి నిరసనగా నేడు మంగళగిరిలో సంపూర్తిగా హర్తాల్ జరిగింది. అన్నిరకాలైన దుకాణాలు, క్లిష్టాపులు పైతం మూసివేయబడినవి. పట్టణంలోని వివిధ ప్రజా సంస్థలనాయకులు మద్రాసుకు టెలిగ్రాములపై టెలిగ్రాములు పంపుతున్నారు.

మంగళగిరి మాస్టరు వీరక్సు సంఘం, మిల్లుకార్మిక దుకాణాల సంఘం, చేనేత సంఘంవారు సంయుక్తంగా ఒక టెలిగ్రాము పంపారు.

"రాజధానిగా కర్నూలు నిర్ణయించుచున్నందున తీవ్ర అసమ్మతి తెలియచున్నాం. ఇది ఆంధ్ర ప్రజల అభీష్టానికి విరుద్ధం. ఇప్పటికైనా ప్రజలందరి వాంఛకనుగుణ్యంగా విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని నిర్ణయించండి. ఆ విధంగా చేయని నాయకులు, పార్టీలకు ఇక భవిష్యత్తు మాత్రం ఉండబోదని మనవి."

కాంగ్రెస్, పి.యస్.పి.లపై ప్రజల క్రోధావేశాలు

అపసవ్యమైన రాజధాని నిర్ణయానికి అన్నివర్గాల ప్రజల అసమ్మతి ప్రకటన

విజయవాడ, జూన్ 3

రాజధాని నిర్ణయానికి జరుగుతున్న ఆంధ్ర శాసన సభ్యుల సమావేశం ఒక్కొక్కరోజు పొడిగింపబడుతున్న కొలదీ యిప్పటి కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు వర్గాలలో గాభరా, సందడిగోళీయూ, అన్ని వర్గాల ప్రజలలో క్రోధావేశాలూ మిన్నుముట్టుతున్నాయి.

నిన్న ఆంధ్ర శాసన సభ్యుల సమావేశంలో శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారిచ్చిన ఉపన్యాసాన్ని రాజకీయ ద్వేషాలతో నిమిత్తము లేకుండా అన్నివర్గాల ప్రజలు - సాధారణ కాంగ్రెసు నాయకులు, ప్రజాసోషలిస్టులు, వర్తకులు, మేధావులు, డాక్టర్లు, లాయర్లు - ఒకరేమిటి సమస్త పౌరులంతా హర్షిస్తున్నారు. కాంగ్రెస్-ప్రజాసోషలిస్టు నాయకుల కుట్రను పుల్లారెడ్డిగారు బహిర్గతం చేయడంతో యినిదివరలో ప్రకాశంగారిని దేవుడులా కొలిచేవారు కూడా ఆయనను ఏవగించుకుంటున్నారు. ఒకప్రజాసోషలిస్టుపార్టీ వ్యక్తిని మరోవ్యక్తి హీనుడు 'ఏమయ్యా! ప్రకాశంగారు పదవీవ్యామోహానికి అతీతుడనేవాడివే? ఇప్పుడేమంటావ్!' అని ప్రశ్నిస్తే, 'సరే యిప్పటికి తెలిసిందిగా?' అని ఆయన నిర్గుర్రడాడు కమిటీలలో వున్న ప్రజాసోషలిస్టులు 'కర్నూలు నిర్ణయానికీ,మాకూ ఎలాంటి సంబంధం లేదు' అని బహిరంగంగా చెబుతున్నారు. ఒక ప్రముఖ ప్రజాసోషలిస్టు మునిసిపల్ కౌన్సిలర్, తోటి కౌన్సిలర్‌తో 'ఏమండీ యీ విగ్రహం ప్రకాశంగారి (కంచు విగ్రహం) గతి ఏమిటౌతుందో?' అని అనుమానాన్ని వెల్లడించారు. తమ నాయకుడింత పదవీ వ్యామోహపరుడని వారెప్పుడూ అనుకోలేదు, పాపం!

ఇక కాంగ్రెసువారి సంగతి. చాలామంది సాధారణ కాంగ్రెసు వారులు మద్రాసుకెళ్లి భాగోతం అంతా చూచి, ఏడగింపుతో తిరిగివచ్చారు. ఇక్కడున్న స్థానిక నంగనాచి కిబుల్లదప్పే నాయకులలో యెంత విషంవుందీ అని విస్తుపోతున్నారు. ఏదయినా చదివుండి ప్రదేశ కాంగ్రెసు ఆఫీసుకు వెళ్ళబలని వచ్చినవారూ అర్థాంతరంగా ఆ ప్రయత్నాలు ఏమీ లేకుండా, పడేవస్తులు లేకుండా వస్తున్నారు. కొందరు కాంగ్రెసువారులే 'ఎల్లింతా తెల్లమయినదనే ప్రయాణం చేస్తాయనా' అని వ్యంగ్యంగా అంటున్నారు. రాజధానిమాట దేవుడెరుగు, మూడెత్తుతో కృష్ణాజిల్లాలోని చాలమంది కాంగ్రెసు నేతల్లో ఖాళీ అని వ్యాఖ్యానిస్తున్నారు. ముత్తిమీద గమనించితే వారిలోని లక్ష్య అరవై శాతంలోను కాంగ్రెసు - ప్రజాసోషలిస్టుల కర్నూలు రాజధానిని వ్యతిరేకించారు మచ్చుకు కూడా కానరాబడలేదు.

దుర్గా విలాస్
మిలిటరీ భోజన హోటల్
గవర్నరుపేట సెంటర్, విజయవాడ-2

భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించేదీ లేదు"

విశాలాంధ్ర

4-6-53 గురువారం

బహు పరాక్!

ఆంధ్ర ప్రజలు చైతన్యవంతులు. చరిత్రగతిని నిర్ణయించగల కార్యదక్షత తమకుందని మరొకసారి నిరూపించుకుంటున్నారు. ప్రజాభీష్టానికి విరుద్ధంగా కొలదిమంది స్వార్థపరులు పన్నిన కుట్రను పటాపంచలు చేయడానికి అకుంఠిత దీక్షవహించారు.

ఆంధ్ర శాసన సభ్యుల సమావేశానికి టెలిగ్రాముల వర్షం ప్రారంభమయింది. విజయవాడ పౌరులు చూపిన మార్గాన్ని అందుకొనిమంగళగిరి-గుంటూరు పట్టణాలు హర్తాల్ చేశాయి. నియోజకవర్గాలనుంచి శాసన సభ్యులపై వత్తిడి ప్రారంభమయింది.

అందుచేతనే మొదటిరోజు సమావేశానికి 125 మంది హాజరయితే రెండోరోజు సాయంకాలం 100 మంది శాసన సభ్యులే హాజరయ్యారని తెలుస్తోంది.

మరికొందరు చల్లగ ఓటింగ్ సమయానికి ముఖంచాటువేయాలని చూస్తున్నారు. కాంగ్రెసు శాసనసభ్యులు కొందరు సవేమాశం నుంచి వచ్చివేసినట్లు తెలుస్తోంది.

ప్రజా-సోషలిస్టు ప్రముఖులయిన శ్రీ పసల సూర్యచంద్రరావు, త్రోవి రామయ్య చౌదరిగార్లు హాజరు కాలేదని వింటున్నాము.

శ్రీ భూపతిరాజు సుబ్బాతరాజు, డాక్టర్ చలపతిరావుగార్లు ప్రజా-సోషలిస్టుపార్టీ సభ్యత్వాలకు రాజీనామా యిచ్చారు.

"పదవులమీది ఆశతో ఆంధ్ర ప్రజల క్షేమానికి విరుద్ధంగా పనిచేయడం ప్రకాశంగారికి తగదని" సుబ్బాతారాజుగారు హెచ్చరించారు. కర్నూలు సూచనను ప్రతిఘటించాలని ప్రజను కోరారు.

ఆంధ్రజాతి శ్రేయస్సుకు విరుద్ధంగా, మంత్రిపదవులఆశతో సంజీవరెడ్డి, ప్రకాశం పంతులుగార్లు నిర్మించుకున్న త్రిశంకు స్వర్గం కూలి పోయే లక్షణాలు కన్పించుతున్నాయి.

అందుచేత ప్రజానీకమంతా మరింత దీక్షతో పని చేయాలని, కోరుతున్నాము. తమ శ్రేయస్సుకు విరుద్ధంగా కుట్ర చేసే స్వార్థపరులను ఆంధ్రజాతి క్షమించదని రుజువు చేయండి! శాసన సభ్యులంతా తమ కర్తవ్యాన్ని సరిగా నెరవేర్చునట్లు జాగ్రత్త వహించండి.

ఆంధ్రజాతి ఐక్యతను, గుర్తు రేఖలను తీర్చిదిద్దే రాజధానిని అందరికీ అందుబాటులో వుండే విధంగా నడిగడ్డలో ఏర్పరుచుకోవాలన్న విషయంలో కోస్తా జిల్లాల ప్రజలకు, రాయలసీమ ప్రజలకు మధ్య ఎట్టి విభేదాలు లేవని నిరూపించండి.

కరువు కాటకాలతో బాధపడుతున్న రాయలసీమను పాడి పంటలతో సస్యశ్యామలం చేసే ప్రాజెక్టులను ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం అన్నిటికంటే ముందు నిర్మించి తీరాలని ఆంధ్ర ప్రజానీకమంతా హామీ యివ్వండి.

"విజయవాడే తగిన ప్రదేశం"

బొంబాయి ఆంధ్రుల తీర్మానం

బొంబాయి, జూన్ 2

బొంబాయి ఆంధ్రులు నేడిక్కడ శ్రీ దోసపల్లయ్యగారి అధ్యక్షతన సమావేశమై ఆంధ్ర రాజధానిగా విజయవాడే తగిన ప్రదేశమని తీర్మానించారు. విజయవాడను రాజధానిగా చేయడాన్ని వ్యతిరేకించే వారందరినీ తీవ్రంగా నిరసించారు. ఆంధ్రులంతా విజయవాడ సూచనకే బలపరచాలని, దానిని వ్యతిరేకించే వారందరూ ఆంధ్రదేశ భవిష్యత్తుకు ప్రమాదం కలిగిస్తున్నారని తీర్మానంలో పేర్కొన్నారు.

మరొక తీర్మానంలో ఆంధ్రరాష్ట్ర సాధనలో అనుపులర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారికీ, ఇతర మృతవీరులకు జోహారులర్పించారు. ఇంకో తీర్మానంలో బళ్లారిపై మిశ్రా తీర్పును నిరసించారు. అది అన్యాయమైన రిపోర్టని, పూర్తిగా తెలుగు ప్రాంతాలయిన బళ్ళారినగరం, మోకా, రూపనగుడి ఫిర్కాలను మైసూరుకు ఇచ్చివేస్తున్నదని విమర్శించారు. (వి. వి.)

శ్రీ నాగిరెడ్డిగారికి టెలిగ్రాముల వర్షం

మద్రాసు, జూన్ 1

ఆంధ్ర రాజధానిని విజయవాడలోనే నిర్ణయించాలని కోరుతూ శాసన సభ్య కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ నాగిరెడ్డిగారికి రోజుకు 20 కంటే ఎక్కువ టెలిగ్రాములు వస్తున్నాయి. ఇందులో అధిక సంఖ్య రాయలసీమ నుంచే వస్తున్నాయి.

శ్రీబాగ్ ఒడంబడిక చాటున మంత్రి పదవుల పంపకం

కర్నూలునే రాజధానిగా చేయాలనే వారి వాదనలపై శ్రీ వావిలాల విమర్శ

మద్రాసు, జూన్ 2

మంత్రిపదవుల పంపకంలో రహస్య ఒడంబడికకు ఒక ముసుగుగా మాత్రమే శ్రీబాగ్ ఒడంబడికను కాంగ్రెస్, లోక్, ప్రజా సోషలిస్టు పార్టీలు వినియోగించుకుంటున్నాయని వావిలాల గోపాలకృష్ణయ్యగారు నేడు ఆంధ్ర శాసన సభ్యుల సమావేశంలో నిశితంగా విమర్శించారు.

గుంటూరు విజయవాడల మధ్య రాజధాని పెట్టాలనే సవరణను ప్రతిపాదిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు రాయలసీమ ప్రజలకూ, సర్కారు ప్రజలకూ మధ్య ఎట్టి విభేదాలు లేవన్నారు. ఏవన్నా విభేదాలు వుంటే అవి కృత్రిమంగా కల్పించబడ్డవే అన్నారు. సర్కారు ప్రజలు ఎక్కువ సంస్కృతి, విద్యాకలవారని అభిప్రాయం వుందని, గతంలో మంత్రివర్గంలో స్థానాలు సంపాదించడంలో సర్కారు ప్రజలు పెద్ద భాగాన్ని తన్నుకుపోయారని పేర్కొన్నారు.

రాయలసీమ సర్కారు విభేదాలకు దారి తీసిన గత చరిత్రను ప్రస్తావిస్తూ అనంతపురంలో యూనివర్శిటీ ఉండాలని అధిక సంఖ్యాక సెనేట్ సభ్యులు చేసిన నిర్ణయాన్ని తోసిరాజని, విశాఖపట్టణంలో యూనివర్శిటీని స్థాపించిన ఉదంతాన్ని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

"తాను మంత్రి పదవి అలంకరించాలనే ఆశలు నెరవేరక పోయేసరికి సంధ్యాల మహాసభలో రాయలసీమ ఆంధ్రనుండి విడిపోవాలని శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదన చేశారు. ఇటువంటి కుట్రలు ప్రజాజీవితంలో నిజాయితీకి తావులేదా అనే శోచనీయస్థితిని తీసుకు వచ్చాయి. రాయలసీమలోనే రాజధాని ఉండాలన్న నేటి సంజీవరెడ్డి పట్టుదలకు కారణం అధికారంలో కూర్చోవాలనేతప్ప మరేదుకూ కాదు.

"మంత్రి పదవుల పంపకంలో రహస్య ఒడంబడికకు ఒక ముసుగుగా మాత్రమే శ్రీబాగ్ ఒడంబడికను కాంగ్రెసు ప్రజాసోషలిస్టు, లోక్ పార్టీలు వినియోగించుకుంటున్నాయి. (హర్షధ్వనులు)

ఉపన్యాసం కొనసాగిస్తూ గోపాలకృష్ణయ్యగారింకా ఇలా అన్నారు.

రాయలసీమ కోరేదేమిటి?

"రాయలసీమ వానులు ప్రాజెక్టుల నిర్మాణం, విద్యాకేంద్రాలు కోరుతున్నారు. నిజానికి రాయలసీమవాసులు రాజధాని కోసం అర్రులుచాచుకు కూర్చోవటంలేదు. వారు రాజధానిని ఇముడ్చుకోవటంకష్టసాధ్యంకూడాను. గుంటూరు, విజయవాడ నగరాల అభివృద్ధి పొంజాయంటే అందుకు కారణం ఆ ప్రాంతాలు సకల సమృద్ధిగా ఉండటం వలనే. రాజధాని ఉత్తరోత్తరా స్థాపించబడుతుందని ఈ నగరాలు అభివృద్ధి పొందలేవు. ఆ విధంగానే రాయలసీమను కూడా సస్యశ్యామలంచేస్తే ఎన్నో పట్టణాలు లేస్తాయి.

"గుంటూరు, విజయవాడల మధ్య ప్రభుత్వ కార్యాలయాలు స్థాపించుటకు అనేక భవనాలు లభ్యమవుతాయి. భవన నిర్మాణానికి ప్రస్తుతం ఏమీ వెచ్చించనవసరంలేదు. తాత్కాలిక రాజధాని నిర్ణయించుటలో ధనం వెచ్చించవలసివస్తే కేంద్ర ప్రభుత్వ అనుమతి ముందుగా ఉండాలని ప్రధాని ప్రకటనలో ఉంది."

అందుచేత రాజధాని నిర్ణయం మంత్రి పదవుల పంపకం ప్రాతిపదికపై గాక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దీర్ఘంగా ఆలోచించి నిర్ణయించాలి అన్నారు.

నేటిమధ్యాహ్నం 3½ గంటలకు తిరిగి సమావేశం ప్రారంభమైనపుడు సభ చాల పలచగావుంది. కొన్ని బెంచీలు పూర్తిగా ఖాళీగావున్నాయి. ప్రేక్షకుల గ్యాలరీలు మాత్రం క్రిక్కిరిసి వున్నాయి.

ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిసవరణ బలపరుస్తూ అరగంట సేపు మాట్లాడారు.

కొండయ్యగారి ప్రసంగం

శ్రీ కొండయ్యగారు ఇలా అన్నారు: "ఎక్కడ రాజధానిపెడితే అక్కడ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ప్రచారం జరుగుతున్నది. గుంటూరులోనో రాజధాని తీసుకొంటే రాయలసీమ అభివృద్ధి కాకుండాపోతుందని అభిప్రాయం పూర్తిగా పొరపాటు.

మద్రాసునగరంలో రాజధానివుంది. అయినా లక్షలాది ప్రజలు అడుక్కునే వారు కనుబడు తున్నారు. నాలుగు ఆణాలకు పాతిక్రాన్యాన్ని అమ్ముకునే దుర్గతి పట్టడం చూస్తున్నాం. అందువల్ల వెనుకబడిన ప్రాంతాల్లో రాజధాని పెడితే సమస్య అంతా పరిష్కారం అవుతుందను కోవడం పొరపాటు.

శ్రీబాగ్ ప్యాక్టు ప్రకారం ఆంధ్ర రాజధానిగాని హైకోర్టుగాని కావాలని రాయలసీమలో పెట్టాలన్నారు. కాని రాయలసీమ ప్రజలు శ్రీబాగ్ పాక్టు అంటే కరువుకాటకాలు నిర్మూలించే పాక్టుగా అర్థంచేసుకుంటున్నారు. నిత్యజీవితంలోని కష్టాల పరిష్కారానికి తోడ్పడుతుందనుకుంటున్నారు. కర్నూలులో కొన్ని కట్టడాలను కట్టినంత మాత్రాన పశులు కల్పించగలుగుతామా? కరువు కాటకాలు తీర్చుకోగలమా? లేదు అనేది స్పష్టమౌతున్నది. పరిపాలనాసౌలభ్యం రాజధాని కేంద్రంలో వుంటేనే సాధ్యమౌతుంది. ఏదో ఒక మూల కొన్ని పార్టీల ఒడంబడికలు కుదరడంవల్ల మారుమూల విశాఖలోనో, కర్నూలులోనో నిర్ణయించబడుట సబబుగాదు. రాయలసీమలో రాజధాని పెట్టి కొన్ని కోట్లు భవనాలకు ఖర్చుపెడితే రాయలసీమకు నీటి వసరులకు ఖర్చు పెట్టడానికి డబ్బు ఏదీ అని అడుగుతాడు. దీన్నంతా చూస్తే రాయలసీమ అభివృద్ధికి రాజధాని సరిపోదని తేలుతున్నది. కరువుసమస్య పరిష్కారానికి ప్రభుత్వం అవలంబించే విధానాలపై తింటే పరిష్కారం ఆధారపడి వుంటుంది గాని రాజధాని పెట్టడంవల్ల పరిష్కారంగాదు. తలనొప్పిని పెద్దల ఒడంబడికలద్వారా గాకుండా, అందరికీ సమ్మతమైన కేంద్ర ప్రదేశంలో రాజధాని వుంచాలి. బెజవాడకు ఇట్టుంలేకపోతే గుంటూరులో పెట్టండి.

రాయలసీమ ప్రజలు నేడు తీవ్రమైన కరువు కాటకాలకు గురి అవుతున్నారు. రాజధాని పెట్టివంతమాత్రం చేత వారి కరువుకాటకాలు తీరవు. రాజధాని అందరికీ అందుబాటులో వుండాలి. ఏదో ఒకమూల ఉండరాదు. విశాలమైన ప్రదేశంలో అభివృద్ధికి అవకాశం వుండే స్థలంలో రాజధాని పెట్టాలి.

సర్కారు ఆంధ్రులు, రాయలసీమ ఆంధ్రులు అనే తేడాలు మొదట్లోలేవు.

శ్రీ జి. సి. కొండయ్య

రాయలసీమలో కరువు వస్తే, సర్కారు ఆంధ్రులు అడుక్కున్నారు. ఈ తేడాలు ఇటీవల కల్పించబడ్డాయి.

రాజధాని సమస్యతో సర్కారు ఆంధ్రులకు, రాయలసీమకు మధ్య అగాధం సృష్టించడానికి కొందరు రాజకీయ నాయకులు చూస్తున్నారు.

కరువు పరిష్కారంకోసం రాజధాని రాయలసీమలో పెడుతున్నాం అంటున్నారుకాని, కొన్ని పార్టీలు చేసుకున్న ఒడంబడికలే ఇందుకు కారణం. విజయవాడలోగాకపోతే గుంటూరులో పెట్టండి. వెనుకబడినప్రాంతాల్లో రాజధాని పెడతాం అంటే, రాయలసీమ కంటే వెనుకబడినప్రాంతాలు నెల్లూరు జిల్లాలో వున్నాయి. గుంటూరుజిల్లాలో డెల్టా తాలూకాలుతప్ప మిగతాప్రాంతాలన్నీ కరువుప్రాంతాలే. విశాఖ, శ్రీకాకుళంజిల్లాలు కరువుప్రాంతాలు.

నెల్లూరుజిల్లాలో రెండు తాలూకాలు మినహా మిగతాదంతా వెనుకబడిన ప్రాంతం. అలాంటప్పుడు మా వెనుకబడిన ప్రాంత సమస్యలను మీరు మాపే పరిష్కారం ఏమిటి?

రాజధాని వుండటంవల్లనే సర్వం పరిష్కారమౌతుందనిమీరుచేసే ప్రచారం ప్రజలను కొంతకాలం మోసపుచ్చినా తర్వాత వారు మోసాన్ని తెల్సుకుంటారు.

రానున్న ఆంధ్ర ప్రభుత్వం బడ్జెటులో రాయలసీమ అభివృద్ధికి యింత ఖర్చుచేయించాలనే హామీలు తీసుకోండి. అన్ని పార్టీలద్వారా యిలాంటి గ్యారంటీలు తీసుకుని రాయలసీమ ప్రజలను సంతృప్తి పరచవచ్చుగాని రాజధాని యివ్వడంద్వారా సంతృప్తి పరచలేరు. కర్నూలులో రాజధాని ప్రతిపాదన ఆంధ్రజాతి భవిష్యత్తుకే మానికరమైన నిర్ణయం.

మానికంటేనిలువంచిన ప్రధానమైన నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినప్పుడు మీరు స్వేచ్ఛగా ఓటు చేసుకునే హక్కు కోరండి. కర్నూలుకు ఓటు చేసినంతమాత్రాన సమస్య తీరదు.

శాసనసభ్యులు వారివారి నియోజకవర్గ ప్రజలకు నచ్చచెప్పాల్సిన బాధ్యత వుంది. ప్రజలందరికీ వచ్చే నిర్ణయాలు ఏవో కొన్ని పార్టీలు తీసుకున్నవని చెప్పి వ్యతిరేకించగూడదు. అవి ఆ పార్టీలనొప్పుతనమో బలహీనతో ప్రజలే నిర్ణయిస్తారు. ఒక తప్పు సవరించడానికి యింకో తప్పుచేయడం సమంజసం కాదు.

గుంటూరులో రాజధాని వుంచడానికి యిప్పుడైనా నిర్ణయంచండి అని శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

గనుక రాజధానిని యావదాంధ్రకు సౌకర్యంగా వుండే ప్రాంతాలలో పెట్టాలని కోరుతున్నాను. అన్ని పార్టీలు సమావేశమై గుంటూరులో రాజధానిని పెట్టాలని నిర్ణయిస్తే, కొంతవరకు సంతృప్తి కలుగుతుంది. అందుచేత చర్చలువాయిదావేసి, నాయకులు సమావేశం కావటం మంచిది."

అటుతర్వాత ప్రగడ కోటయ్యగారు గుంటూరులో రాజధాని పెట్టాలని సవరణ ప్రతిపాదించారు.

కోటయ్యగారు ఇలా ప్రసంగించారు:

"కర్నూలును రాజధానిగా పెట్టాలన్నందుకుమూడు కారణాలుచెప్పారు. ఒకటి కరువు ప్రాంతాలకు లాభంకలుగుతుందన్నారు. రెండు: విశాలాంధ్రసాధనకు దోహదం చేస్తుందన్నారు. మూడు: రాయలసీమలో రాజధాని పెడితే ఆంధ్ర ఐక్యతకు తోడ్పడుతుందన్నారు.

కరువుప్రాంతాలు కోస్తాజిల్లాలలో కూడా వున్నవి. గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలో కరువు చాలా అధికం. అక్కడ రాజధాని పెడతారా?

నందికొండలో కర్నూలు కంటె ఎక్కువగా కరువు వున్నది. అందుకని అక్కడ పెట్టఖంటారా?

(హర్షధ్వానాలు)

విశాఖలో విశ్వవిద్యాలయం పెట్టడంవల్ల పశ్చిమ, జిల్లాలవారికి అసంతృప్తి కలిగిందంటున్నారు; కర్నూలు కనిసం రాయలసీమ వారికైనా సంతృప్తి కలిగించుతున్నదా? లేదు. కర్నూలు రాయలసీమవారికి కూడా అందుబాటులోలేదు. పశ్చిమ జిల్లాలవారికంతకన్న లేదు.

కృషికర్లోక్‌లు కాంగ్రెసులో చేరినప్పుడు జరిగిన అసందర్భ నిర్ణయం మార్చడానికి ప్రకాశంగారైనా ప్రయత్నించుతారా? కాంగ్రెసువారి పన్నాగాలవల్ల ఇదంతాజరిగిందని బాగాబోధపడుతున్నది. (హర్షధ్వానాలు)

రాయలసీమలో కరువుపరిష్కరించడానికి తోడ్పడటానికి వీలుకల్పించే విధంగా లేకపోగా, సర్కారు జిల్లాల వారిని సంతృప్తి పరిచగలగ లేకపోయారు.

కనీసం తాత్కాలిక రాజధానితో పాటు హైకోర్టు సమస్యనైనా వెంటనే పరిష్కరించుకోడానికికూడా వీలులేకుండా పోయింది.

కర్నూలులో రాజధాని పెడితే, హైద్రాబాదుకు తరలించుకు పోవటం తేలిక అవుతుందన్నారు. విశాలాంధ్ర ఇచ్చివేస్తానని నెహ్రూ పండితుడు చెప్పలేదు. అందుచేత చాలకాలంవరకు ఇప్పుడు నిర్ణయించేదే శాశ్వత రాజధాని అవుతుంది.

ప్రాజెక్టుల నిర్మాణం ఎలా?

కర్నూలులో భవనాల నిర్మాణానికి డబ్బు ఖర్చు పెడితే, ప్రాజెక్టుల నిర్మాణానికి సర్కారువారు డబ్బు లేదంటే ఏమి చేస్తారు? నూతన రాజధానికి 4 వేల మంది ఉద్యోగులు పెళ్ళవలసి వుంటుందని తెలుస్తున్నది. కర్నూలులో పిరందరికీ వసతులులేవు. గవర్నరుకు మాత్రం వసతి కల్పించి మిగతా అధికారులు వాత్రేళుకు తీసుకు పోతారా?

భారత ప్రభుత్వ సి. ఐ. డి. లు విజయవాడ గుంటూరులలో రాజధాని పెడితే కమ్యూనిస్టు ప్రమాదం వుందని రిపోర్టు పంపారట. కమ్యూనిస్టులను బలహీన పర్చడానికి గుంటూరులోనే రాజధాని పెట్టాలి. గుంటూరులో కావలసినన్ని భవనాలు వున్నవి.

సర్కారుకు, రాయలసీమకు అందుబాటులో వుంచేట్లు రాజధాని నిర్ణయించండి. పదవుల పంపకం దృష్ట్యా రాజధాని కర్నూలులో పెట్టడానికి అంగీకరించారని కమ్యూనిస్టులు అంటున్నారు. ఇది నిజంకాదు. కాని, కాంగ్రెస్‌వారికీ, ప్రజాసోషలిస్టులకూ ఏదో ఒప్పందం కుదరటంవల్లనే ఇలా జరిగింది.

ఆంధ్రలో ప్రకాశంగారి ప్రతిష్టను నన్నగిల చేయడానికే కర్నూలును రాజధానిగా నిర్ణయిస్తున్నారు. కాంగ్రెస్, కృషికర్లోక్ పార్టీల కుట్రలకు లొంగిపోవలదని పలువురుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

కర్నూలు నామమాత్ర రాజధానిగా వుంటుంది. అనంతపురం, చిత్తూరు, కడప పట్టణాలు మద్రాసునగరంతోనే వ్యాపారం సాగిస్తుంటాయి.

గవర్నరుగారిని కర్నూలులో పెట్టి బోర్డు కట్టి, కార్యాలయాన్ని మద్రాసులో వుంచితే రాజగోపాలాచారిగారు అభ్యంతరపెట్టారు. వారికి కావలసింది ఆదాయం, ఇదీ జరిగింది.

అటు సర్కారువారికి, యిటు రాయలసీమవారికి అంగీకారమయ్యేరీతిగా కేంద్రంలో రాజధాని పెట్టేందుకు పునరాలోచించండి.

పార్టీ మాండేటులు యిచ్చి కర్నూలును సెగ్గించుకుంటే తూర్పు జిల్లాల వారు పశ్చిమ జిల్లాల అభివృద్ధికి డబ్బు మంజూరు చేయడానికి అంగీకరించకపోయినా ఆశ్చర్యంలేదు.

గుంటూరులో అనేకభవనాలున్నవి. కనుక రాజధానికి గుంటూరు తగిన ప్రదేశం.

బాపయ్య చౌదరి

శ్రీ మండవ బాపయ్యచౌదరి శ్రీ కోటయ్యగారి తీర్మానాన్ని బలపరుస్తూ మద్రాసునగరాన్ని తాత్కాలిక ఆంధ్ర రాజధాని చేయాలనే వాంఛా సూచనను కేంద్రప్రభుత్వంతిరస్కరించినపుడు మరొక అనుకూలమైన రాజధాని ప్రదేశాన్ని కూడా కేంద్ర మే సూచించి వుండవలసిందన్నారు. రాజధాని నిర్ణయానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమన్నారు. కర్నూలు ప్రతిపాదనకు అంతకంటే తక్కువ ఓట్లు వస్తే, దానిని ప్రజా నిర్ణయంగా పరిగణించరాదన్నారు. కర్నూలు రాజధానిగానిర్ణయించలడితే కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు అభ్యర్థులను తాను మరి రెండుసార్లు ఓడించి శాసన సభకు ఎన్నిక కాగలనన్నారు.

ఒకసారి ప్రధానివదనినుండి తొలగించబడ్డప్పటికీ ప్రకాశంగారు గుంటూరు వచ్చినప్పుడు "నామీద మీకువిశ్వాసం వుందాలేదా అనిఅడిగితే" విశ్వాసం వుందని ప్రజలు జవాబిచ్చారు.

అప్పుడు మీరు మద్రాసు వచ్చి హాయిగా నిద్రపోగలిగారు. ఇప్పుడు ప్రజలకు విశ్వాసంలేని నిర్ణయంచేసిన ప్రకాశంగారికి నిద్రపట్టదు.

ప్రకాశం: నాకు నిద్రపట్టేదీ లేనిదీ మీకు ఎలా తెలుస్తుందయ్యా? (నవ్వు)

బాపయ్యచౌదరి: మీకుఉల్లాసంగా లేకపోవడం అనేదాన్నిబట్టి మీకు నిద్రపట్టిందీలేనిదీ తెలుస్తుంది. (నవ్వు)

ఈ దశలో ప్రకాశంగారు ఇంకా 15 మంది చర్చలలో పాల్గొనదలచారని, అందుచేత సభ్యులు పొడవైన ఉపన్యాసాలు చేయరాదని కోరారు.

బాపయ్యచౌదరిగారు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రాజధానిలోనే హైకోర్టు వుండాలని, అయితే, నెహ్రూప్రకటనలో ఆవిమయం లేనందున హైకోర్టు సంగతి ఇప్పుడుప్రస్తావించడంలేదని అన్నారు. రాజధానివంటి ముఖ్యమైన నిర్ణయం తీసుకునేటపుడు, స్వేచ్ఛగా ఓటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

రాజధానిగా గుంటూరు

ఇంకా ఇలా అన్నారు:

"కర్నూలు చారిత్రాత్మకప్రాముఖ్యతగల ప్రదేశం అన్నారు. రాయలవారు ఏలారు కాబట్టి అక్కడ రాజధాని అంటున్నారు. అలాంటి చారిత్రక ప్రాధాన్యతకల ప్రదేశాలు కావాలంటే బాలచంద్రుడు, జాగమ్మల లాంటి వీరులు జన్మించిన గుంటూరుజిల్లావుంది. కరువు ప్రాంతంలో రాజధాని అంటున్నారు. అయితే మా పల్నాడు తాలూకా వుంది. కర్నూలు హైద్రాబాదుకు దగ్గరఅంటున్నారు. పల్నాడు కూడా అంత దగ్గరగా వేవుందో హైదరాబాద్‌తో వ్యాపారం అభివృద్ధిచెందడానికి కర్నూలు అయితే బాగుంటుందంటున్నారు. గుంటూరు కర్నూలుకంటె పెద్ద వ్యాపార కేంద్రం. కర్నూలుకు ఓడరేవులేదు, గుంటూరును రాజధానిచేస్తే, విజయవాడను కూడా కలిపితే, బందరులో ఓడరేవువుంది. ఆ విధంగా వ్యాపారం అభివృద్ధి చేయవచ్చు."

అటు తర్వాత శ్రీ వి. చిదానందం (స్వతంత్ర) కర్నూలు ప్రతిపాదనను సమర్థిస్తూ మాట్లాడారు.

ఖూనీలు తగ్గాలంటే కర్నూలులోనే రాజధాని

ఉండాలని తిమ్మారెడ్డి ప్రలాపం

లోక్‌పార్టీ నాయకుడు తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ, కృష్ణాజిల్లాకంటే కర్నూలులో ఎక్కువ హత్యలు జరుగుతున్నాయనీ, ఈ హత్యలను ఆపివేసి, దుండగాలను అరికట్టడానికి ఒక ప్రభుత్వం ఉందని చూపడానికే కర్నూలును రాజధానిగా చేయమంటున్నారని అన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

"కర్నూలును రాజధానిగా నిర్ణయిస్తే రాయలసీమ ప్రజలు సుఖపడతారు. ప్రతి జిల్లాకు రాజధాని కావాలంటే సాధ్యపడదు.

రాజధాని సాధ్యమైనంత త్వరగా నిర్ణయం కావాలని, అప్పుడందరూ రాష్ట్రాభివృద్ధికి కృషిచేయవచ్చుననీ ప్రజలు ఆతురతతో వున్నారు. రాయలసీమకు అభివృద్ధికి కమ్యూనిస్టుపార్టీకి ఎట్టి ప్రశ్నలేదు. వారేవైనా ప్రణాళిక తీసుకుంటే అది వారి పార్టీని బలపరుచుకోడానికే.

ఇతర పార్టీల బలహీనతలవల్ల, వారిలో చీలికలు ఏర్పడ్డంవల్లా కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలలో గెలిచింది. ఓటర్లను చెదరించడంద్వారాకూడా కమ్యూనిస్టులు ఓట్లు సంపాదించారు."

ఈ దశలో మైక్రోఫోను చెడిపోయింది. సి. వి. కె. రావు (కమ్యూనిస్టు) గారు లేచి, తిమ్మారెడ్డిగారి అబద్ధాలను మైక్రోఫోను కూడా సహించలేకపోయిందన్నారు.

తిమ్మారెడ్డి: కమ్యూనిస్టులు ప్రజలకు కలిగిస్తున్న బాధలను సహించలేక మైక్రోఫోన్ చెడిపోయింది!

"కమ్యూనిస్టుల ప్రణాళికలు రాజకీయ ప్రణాళికలు." ప్రజలను తమ బానిసలుగా చేసుకోవడమే వారి ఉద్దేశ్యం. కమ్యూనిస్టు హింసాకాండ భయం నుంచి తెలంగాణా ప్రజలకు విముక్తి కలిగించనిదే విశాలాంధ్ర స్థాపన సాధ్యం కాదు.

"పదవుల పంపకంకోసం మేము కర్నూలును నిర్ణయించామని అంటున్నారు. కమ్యూనిస్టులు కూడా అంటే. ప్రకాశంగారు అధికారంలోకి వచ్చి వుంటే వారుకూడా పదవులు పంచుకుని వుండేవారే.

"అదేచేతలో వైకుంఠం చూపించే ప్రణాళికలు అనేకం కమ్యూనిస్టులు చూపిస్తారు. కాని అవి అమలులోకి వచ్చేవికావు. స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో త్యాగంచేసిన ప్రకాశంగారిని కమ్యూనిస్టులు ద్రోహి అన్నారు. అంతకంటే ద్రోహం మరేముంటుంది?

"రాయలసీమ, సర్కారు ప్రజల మధ్య అనైక్యత ఏర్పడుతున్నదని, ఆంధ్రుల్లో ఐక్యత అవసరమని కమ్యూనిస్టులు అంటారు. ఐక్యతకోసం కమ్యూనిస్టులు పాటుపడ్డదేమిటి? ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీలో వాగిరెడ్డి నాయకుడుగా వుండరాదని అనేకమంది అభ్యంతరాలుచెప్పారు. ("లేదు" "లేదు" అని పెద్ద పెట్టున కేకలు)

"గోఖలే హాలులో నేనేదో సర్కారు ప్రజలను దూషించానని రభస చేస్తున్నారు. నేను పాడి ఆవు సామ్యం తెచ్చాను. శ్రీ బాగ్ ఒడంబడికను పాటించాలనే ఉద్దేశ్యంతో రాయలసీమకు రాజధానిని ఇవ్వాలన్నాను. ఆ సందర్భంలో సర్కారువారు పాలిష్యక పోతే, బంధంవేసి పాలు పితకాలని అన్నాను."

తిమ్మారెడ్డిగారి ఉపన్యాసానంతరం సభ రేపు ఉదయం 9-30 గంటలకు వాయిదా పడింది. బహుశా సవరణలపై ఓటింగు ఎల్లుండి జరగవచ్చునని కుంటున్నారు.

కలకత్తాలో గాలివాన

పలువురికి గాయాలు: ఒకరి మృతి

కలకత్తా, జూన్ 3

కలకత్తాలో నేడు పెద్ద గాలి వానవచ్చి ఇంటి కప్పు లెగిరిపోయాయి. చెట్లు, చిన్న ఇళ్లు కొన్ని కూలిపోయాయి. తత్ఫలితంగా చాలామంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో ఒకరు మరణించారు. రాకపోకలకు అవరోధాలు కలిగాయి. అయిదారు మండు మండల తర్వాత వచ్చిన యీ వానకు ప్రజలు హర్షించారు.

1953 జూన్ 4 గురువారం
విజయ సంవత్సర
నిజ వైశాఖ బహుళ
సప్తమి ప. 12-7
శతభిషం రా. 11-6

ఉరుములు-మెరుములు

"మంత కొర్రాస్యులు ప్రపంచములో పుట్టరు"

[ఏప్రిల్ 6 వ తేదీ ఉపన్యాసంలో-ప్రకాశం పంతులుగారు]

ఇప్పటికీ స్పష్టంగా రుజువయింది; తమ భక్తులతో సహా ప్రజలంతా తెలసికుంటున్నారు తమ మాటలలోని అంతరార్థాన్ని పంతులుగారూ!

♦ ♦ ♦

"పంతులుగారు ఇన్ని జిల్లాలకు అశాభంగం కలిగించి కర్నూలులో రాజధానిని ఏర్పాటు చేయడానికి కలకారణాలు దురూహ్యం"

[జూన్ 3 ఆంధ్రపత్రిక-సంపాదకీయం]

దురూహ్యమేమి ఖర్మ! ముఖ్యమంత్రి పదవికి రాజధానీ నిర్ణయానికి మధ్య అవినాభావ సంబంధముందని స్పష్టంగా కన్పించుతూంటే! మే 31 వ తేదీ సంపాదకీయంలో మీరే దీర్ఘంగా చర్చించిన విషయం మరచిపోయారా అయ్యా!

♦ ♦ ♦

"వారు (కమ్యూనిస్టులు) చేస్తున్న దీర్ఘోపన్యాసాలు మీకోసం కాదు; మిమ్మలను ఎన్నుకొని పంపించిన మీ నియోజకవర్గాలకోసం! మీ నాయకత్వానికి వారు ఇక్కడినుంచే యెసరు పెట్టుతున్నారు. మీరు కార్యరంగం నుంచి తప్పుకుని, కమ్యూనిస్టులకు దాన్ని విడిచిపెట్టనున్నారేమో నిర్ణయించుకోండి!"

[సర్కారుజిల్లాల కాంగ్రెసు శాసన-సభ్యులకు ఆంధ్రప్రభ హెచ్చరిక]

చరిత్ర బోధించిన గుణపాఠాలను స్వీకరించలేనివారు తమ హితాభిలాషుల హితబోధనైనా పాటించగలరా?

♦ ♦ ♦

"కర్నూలు కేవలం జామమాత్రపు రాజధాని అవుతుంది. ఇది రాజాధికీ ఆదాయం తప్ప ఆంధ్రులకు సౌఖ్యం కాదు."

[ప్రగడ కోటయ్యగారు]

ఆ విషయం తమ గురువుగారయిన కొండాచార్యులవారికి చెప్పకపోయారా?

♦ ♦ ♦

"విజయవాడ వేడికే భరించలేని వారు ఆకలిమంటలతోనూ, కరువుతోనూ బాధపడుతున్న రాయలసీమ ప్రజల ధాటి ముందు ఎలా నిలబడగలుగుతారు?"

[ఇం

శాసనసభ్యులనాదేశించే హక్కు ఆంధ్రప్రజలకుంది

రాజధాని సమస్యపై విజయవాడసభలో శ్రీ బసవపున్నయ్యగారి ఉద్బోధ

విజయవాడ, జూన్ 2

"కాంగ్రెసు ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు కర్నూలును రాజధానిగా చేయాలనే పిచ్చి తుప్లకు నిర్ణయానికి వచ్చారు. అంతమాత్రంచేత మనం నిరాశకు, నిస్పృహకు లోనుకానక్కరలేదు. ఆంధ్ర శాసనసభ్యులకు రాజధాని విషయమై సవ్యమైన నిర్ణయానికి రమ్మని శాసించే హక్కు, అర్హత ఆంధ్ర ప్రజలకుంది."- అంటూ ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉద్బోధించారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నేటి సాయంత్రం 7 గంటలకు సామరంగంచౌక్‌లో పెద్ద బహిరంగ సభ జరిగింది.

సభలో ప్రసంగించుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు, కర్నూలును రాజధానిగా నిర్ణయించిన కాంగ్రెసు-లోక్-ప్రజా-సోషలిస్టు నాయకుల ప్రజావ్యతిరేక చర్యకు నిరసనగా హర్తాళ్‌ను జయప్రదం చేసిన పట్టణ పౌరులను అభినందించారు. శ్రీ బసవపున్నయ్య గారు కమ్రప్రసంగంలో ఇంకా ఇలాఅన్నారు:

"ఆంధ్ర జాతిని ఏకోన్ముఖంచేసి, ఒకే రాష్ట్రంలోకి తేవడం మన ఆశయం. అందుకు మొదటి మెట్టు మన ఆంధ్రరాష్ట్రం. ఎన్నోత్యాగాలుచేసి మనం రాష్ట్రం సాధించుకున్నాం.

"మనకి నాటికీ ఒక విజ్ఞాన, సారస్వత, కళాకేంద్రంలేదు. విజయవాడ మన రాష్ట్రానికి కేంద్రస్థానంలో వుంది. ఆహార సమృద్ధి, నీటి సమస్యలు, రవాణా, రాకపోకల సౌకర్యాలు - యిత్యాదులన్నీ విజయవాడకున్నాయి. ఈ కారణాలవల్లనే మనము విజయవాడను సూచించాం. ఈ సూచనను ఆంధ్రదేశ పురోభివృద్ధిని కాంక్షించేవారందరూ హర్షించారు.

"సంజీవరెడ్డి మొదలైన కాంగ్రెసు నాయకులు విజయవాడలో రాజధాని పెట్టకపోవడానికి కారణంగా కమ్యూనిస్టులభయాన్ని చూపుతున్నారు. కాని కర్నూలులో పెట్టినంత మాత్రాన వారు మా గోలనుండి విముక్తి చెందుతారా? కర్నూలులో నాలుగు నెలలపాటు 50 మంది కమ్యూనిస్టు శాసనసభ్యులు మకాంచేసి ప్రచారానికి పూనుకుంటే పరిస్థితి ఏమవుతుంది? ఆకలిగొన్న రాయలసీమ ప్రజలు కాంగ్రెసువారికి రామభజన పాడడం ఏమంత కష్టమైన పనిగాదు.

వాస్తవానికి యిదేమీ అసలు కారణాలుగావు. పదవుల పంపకాలలో అమాంబాపతునూ కూడగట్టుకొనుటకు-ఒకరికి హైకోర్టు, మరొకరికి రాజధాని దానం చేస్తున్నారు. వీరికి ప్రజా శ్రేయస్సుతో నిమిత్తం లేదు.

కాంగ్రెసు దుర్గతి

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఆంగీకరించిన నెహ్రూయే రాజధానినికూడా నామకరణం చేయవచ్చు. కాని యిక్కడ ఆంధ్ర దేశములో తన తాబేదార్లపక్ష అతనికి తెలుసు. వారు అపసవ్య నిర్ణయంచేసి అపఖ్యాతి పాలౌతారని కూడా అతనికి తెలుసు. కాని యీ సాకుతో అసలు భాషా రాష్ట్రాలే పనికిరావనే సిద్ధాంతాన్ని లాగడానికే నెహ్రూ యిలా రాజధాని విషయంలో మడతపేచీ పెట్టాడు.

"ఆంధ్రదేశానికి ఉపయోగకరమైనరీతిలో కేంద్రంలో రాజధానిని పెలకొల్పేలా చేయగలశక్తి ప్రజలకుంది. ఈ సమస్యపై కలసివచ్చే వారినందరినీ కలుపుకొని కృషిచేయడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగా వుంది."

తర్వాత సభలో పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావు, సభాధ్యక్షులు శ్రీ కొప్పురావూరి సత్యనారాయణగారు ఉపన్యసించారు.

కాంగ్రెసు ప్రభుత్వం స్థానే నూతన ప్రజాతంత్ర ప్రభుత్వ స్థాపన

గుంటూరు కమ్యూనిస్టుపార్టీ మహాసభలో

శ్రీ బసవపున్నయ్య ఉద్ఘాటన

గుంటూరు, జూన్ 1

"దున్నేవానికే భూమి అనులు చేయటానికి, బ్రిటిషు పెట్టుబడులు స్వాధీనం చేసుకోడానికి వ్యతిరేకంగా ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం స్థానే నూతన ప్రజాతంత్ర ప్రభుత్వం స్థాపించాలని ప్రజలు కోరుతున్నారు. యిందుకోసం మీరు ముందుండి పోరాడాలి" అని గుంటూరుజిల్లా కమ్యూనిస్టు మహాసభలో ఉపన్యసించుతూ శ్రీ మాకినేని బసవపున్నయ్యగారన్నారు.

మహాసభ 22 వ తేదీనుండి 27 వ తేదీవరకు పర్చూరులో జరిగింది.

శ్రీ బసవపున్నయ్యగారు తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు:

కాంగ్రెసు పార్టీకి దుర్గంగా వున్న గుంటూరు జిల్లాలో, గత ఎన్నికలలో కాంగ్రెసు పట్ల ప్రజానీకం అవిశ్వాసాన్ని ప్రకటించింది. ఇందుకు కారణం ఏమిటి? ప్రజల కష్టాలు ఈడేర్చకుండా, భూస్వాములకు, పెట్టుబడిదార్లకు రక్షణ యిస్తూ ప్రజానీకాన్ని తీవ్ర నిర్బంధాలకు మీరు గురిచేశారు. అందుకే ప్రజలు ప్రజాశక్తులను గెల్పించారు. కాంగ్రెసుకు తగు సమాధానం చెప్పారు."

భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యవాదులనుండి పూర్తి తెగతెంపులు చేసుకోవాలనీ, ఇందుకు భారతదేశంలోని అన్ని దేశభక్తవర్గాలను కలుపుకు రావాలనీ అన్నారు.

మహాసభ విశేషాలు

పర్చూరులో నిర్మించబడిన కేపాద్రి శాస్త్రి నగర్‌లో గుంటూరుజిల్లా 5 వ కమ్యూనిస్టు మహాసభ 22 వ తేదీన ప్రారంభమైంది. సభకువివిధ ప్రాంతాల నుండి 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులలో వివిధ ప్రజా సంఘాలనాయకులు, కాంగ్రెసు ప్రభుత్వ క్రూర నిర్బంధ విధానానికిగురైన ప్రజా నాయకులు, చీరాల ఐ. ఎల్. టి. డి. కార్మిక శ్రీ శ్రీమతి మాణిక్యం వున్నారు. తెలంగాణానుండి యిద్దరు సోహార్ద్ర ప్రతినిధులు, శ్రీ దొడ్డా నరసయ్యగారు కూడా సమావేశానికి హాజరయ్యారు.

ప్రతినిధుల సమావేశానికి వరుసగా శ్రీ కొరిటాల సత్యనారాయణ, పి. లక్ష్మణరావు, పి. శ్రీరాములు, ఎ. పీటర్, మాదల్ల నారాయణస్వామి గార్లతోకూడిన అధ్యక్షవర్గం ఎన్నుకోబడింది.

సభా ప్రారంభంలో మృతవీరులకు, స్టాలిన్, గోట్వాల్డులకు జోహారులర్పించుతూ తీర్మానించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం ఎత్తుగడల గురించి శ్రీ బసవపున్నయ్య వివరించారు. శ్రీ మోటూరి హనుమంతరావుగారు ఆత్మ విమర్శనా రిపోర్టును ప్రవేశపెట్టారు. చర్చల అనంతరం ఇవి ఆమోదించబడినవి.

17 గురుతో జిల్లా కమిటీ ఎన్నుకోబడింది.

26 వ తేదీ సాయంత్రం జరిగిన బహిరంగ సభలో శ్రీబసవపున్నయ్య, వేములపల్లి శ్రీకృష్ణ, కొల్లా వెంకయ్యగార్లు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. వైజ్ఞానిక ప్రదర్శనలతో సభ ముగిసింది.

"ఆంధ్రజాతికి ద్రోహం చేయవద్దు"

ప్రకాశంగారికి కైకలూరు ప్రజల టెలిగ్రాం

మద్రాసు, జూన్ 2

ఆంధ్రజాతికి ద్రోహం చేయవద్దని హెచ్చరిస్తూ కృష్ణాజిల్లా కైకలూరు ప్రజలు శ్రీటంగుటూరి ప్రకాశంపంతులు గారు ప్రైంటి టెలిగ్రాం పంపారు:

"ద్రోహంచేసిన నాయకులు క్షమించబడరు. విజయవాడే రాజధాని అయ్యేట్టు చూడాలి. వృద్ధాప్యంలో పదవులమీద మోజుపడి ప్రజలకు ద్రోహం తలపెట్టవద్దు."

నాయకులను నిలవేసి ప్రజల ప్రశ్నలు

మద్రాసు, జూన్ 2

ఆంధ్రదేశానికి మారుమూలలోనున్న కర్నూలులో రాజధాని వుండాలని నిర్ణయించిన కాంగ్రెసు, ప్రజా-సోషలిస్టు పార్టీల వైఖరికి ఇక్కడికి ఆంధ్రజిల్లాల నుంచి వచ్చిన ప్రజలు తీవ్ర నిరసన తెలియజేస్తున్నారు. శాసనసభా భవనం నుండి శ్రీకోటిరెడ్డి, తిమ్మారెడ్డి, విశ్వనాథం మున్నగు నాయకులు లయటకు వచ్చినపుడల్లా "రాయలసీమలో రాజధాని పెడితే మేమేంకావాలి?" అని ప్రజలు నిలవేసి అడుగుతున్నారు. మీకు కర్నూలును ఒప్పుకున్నందుకు ఏమి పదవులు ఇచ్చారు? అని అడుగుతున్నారు. వీరికి జవాబులు ఇవ్వలేక నాయకులు సతమతమవుతున్నారు. పదవులమీద ఒప్పందం కుదిరినందువలననే ఈ నీచ నిర్ణయం తీసుకున్నారని యావన్మంది అభిప్రాయపడుతున్నారు. హోటళ్ళలో, బస్సులలో ఎక్కడ చూచినా ఇదే అభిప్రాయం వినవస్తున్నది.

అంతేకాక అనేకచోట్ల జనం గుమికూడిన ప్రాంతాలలో రాయలసీమవారు, సర్కారువారు తీవ్రంగా వాదులాడుకోవడం కూడా జరుగుతున్నది. వైమనస్యాలు పెరిగిపోయేట్టు కనబడుతున్నది. (వి. వి.)

ప్రజా సోషలిస్టుపార్టీకి శ్రీ సుబ్బాతాతరాజుగారి రాజీనామా:

ప్రకాశంగారి వైఖరి పట్ల నిరసనగా

మద్రాసు, జూన్ 2

ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యుల సలహాలను కాలదన్ని ప్రకాశం పంతులుగారు కర్నూలును రాజధానిగా చేయడానికి అంగీకరించినందుకు నిరసన తెలుపుతూ, ప్రజా సోషలిస్టు శాసన సభ్యుడు శ్రీ భూపతిరాజు సుబ్బాతాతరాజుగారు ఆ పార్టీనుండి నేడు రాజీనామా ఇచ్చారు.

తన రాజీనామా లేఖను రేపు పంతులుగారికి అందజేస్తానని శ్రీ సుబ్బాతాతరాజుగారు "విశాలాంధ్ర" విలేఖరికి తెలియజేశారు.

శ్రీ సుబ్బాతాతరాజుగారు తన రాజీనామా కారణాలను ఇలా వివరించారు:

"రాజధాని వంటి అతి ముఖ్యమైన నిర్ణయంపై ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు స్వేచ్ఛా ఓటింగుకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రకాశంగారు కూడా మొదట మాండేటు ఇవ్వనన్నారు. కాని ఆఖరికి మరు మూలనున్న కర్నూలును రాజధానిగా నిర్ణయించి సభ్యులకు స్వేచ్ఛ నిరాకరించారు. ఇది పూర్తిగా ప్రజాతంత్ర విరుద్ధం. వారి నిర్ణయ బలహీనతను కూడా ఈ విషయం తెలియజేస్తుంది.

పదవులమీది ఆశతో ఆంధ్రప్రజల క్షేమానికి విరుద్ధంగా పనిచేయడం, ప్రకాశంగారికి తగదని మనవి చేస్తున్నాను. ఈ నిర్ణయాన్ని ఆంధ్ర ప్రజలు ప్రతిఘటించాలి."

డాక్టర్ దక్షిణామూర్తి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 2

ఆంధ్ర ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా కర్నూలును రాజధానిగా నిర్ణయించిన కాంగ్రెసు - ప్రజాసోషలిస్టు పార్టీల చర్యను నిరసించుతూ విజయవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ దక్షిణామూర్తిగారు నేడొక ప్రకటన చేశారు.

పై ప్రకటనలో వారిలా అంటున్నారు:

"కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలు కేవలం స్వలాభాల దృష్ట్యా రాజధానిని నిర్ణయించారనేది స్పష్టం. గత ఎన్నికల గుణపాఠాన్ని వారు మరచిపోయినట్లుంది. వచ్చే ఎన్నికల విషయం కూడ వారికి గుర్తు లేదనుకుంటాను.

"సర్కారు జిల్లాలలో కాంగ్రెసు - ప్రజా సోషలిస్టుపార్టీలు వుండాలంటే, ఆ పార్టీల నాయకులు యీ క్షణంలో నయినా ఆంధ్రదేశానికి కేంద్రంలోనున్న విజయవాడనే రాజధానిగా నిర్ణయిస్తారని ఆశిస్తున్నాను."

ఐసెన్‌హోవర్‌తో సింగ్మన్‌రీ బేరం

సియోల్, జూన్ 1

దక్షిణకొరియాతో అమెరికా పరస్పర మిలిటరీ సహకార ఒడంబడికను చేసుకున్నట్లయితే, కొరియా సమస్యపై అమెరికావారు చేసిన కొత్తప్రతిపాదన పట్ల తమ వ్యతిరేకతను మానుకుంటామని దక్షిణకొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ ఐసెన్‌హోవరుకు రాసిన జవాబులో స్పష్టంచేసినట్లు అతివిశ్వసనీయంగా తెలుస్తోంది.

దీనితోపాటు ఈ మూడు మరతులు కూడా పెట్టాడట:

1. దక్షిణ కొరియాలో 20 సేనలను ఉంచుకునేందుకు తగిన సైనిక, ఆర్థిక సహాయం అందజేస్తూ ఉండాలి.
2. దేశంలో కమ్యూనిస్టులను వేటాడేందుకు దక్షిణ కొరియా ఏమి చేసినా అడగకూడదు.
3. ఉత్తర-దక్షిణ కొరియాలనుండి విదేశ సేనలన్నీ ఒకేసారి వైదొలగాలి.

కొరియా సమస్యా పరిష్కారానికి అమెరికావారు చేసిన కొత్త ప్రతిపాదనపట్ల దక్షిణ కొరియా వ్యతిరేక ధోరణిని మందలిస్తూ ఐసెన్‌హోవర్ రాసిన జాబుకు, తన జవాబులో సింగ్మన్‌రీ ఈ బేర సారాలు ప్రారంభించాడని అభిజ్ఞ వర్గాల వలన తెలిసింది.

ఐసెన్ హోవర్ జాబును, అమెరికా రాయబారి స్వయంగా సింగ్మన్‌రీకి అందజేశాడు. తనజవాబు రాయడంలో సింగ్మన్‌రీ ప్రధానంగా సలహా తీసుకున్నది, ఆస్ట్రియా జన్మస్థానం గాగల తన భార్యనుంచే. దక్షిణకొరియా రాజకీయాల్లో, ముఖ్యంగా విదేశాంగ వ్యవహారాల్లో ఆమె పలుకుబడి విపరీతమట.

బొంబాయిలో వున్న శాసన్ వెల్తు రాజ్యాల ప్రతినిధులు బ్రిటిష్ రాణి పట్టాభిషేకోత్సవ సందర్భంలో ఒక విందును ఏర్పాటు చేశారు. ఆ విందుకు బొంబాయి గవర్నర్ బాజ్‌పాయి, ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయిగార్లు హాజరయ్యారు.

గుంటూరు, మే 30

గుంటూరు హిందూ కళాశాలాధ్యాపకులు శ్రీ వారణాసి రామమూర్తిగారు హిందీలో రచించిన "జేమన బొర్ కబీర్" అనే గ్రంథానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మూడు వందల రూపాయిల పారితోషకం యిచ్చింది.

కన్నంలో పట్టుబడిన గజదొంగల గిజగిజలు

తిమ్మారెడ్డి తికమకలు

[మా రాజకీయ విలేఖరి—ట్రంకు టెలిఫోన్‌ద్వారా]

మద్రాసు, జూన్ 2

ఆంధ్రదేశం నలువైపులనుండి టెలిగ్రాముల వర్షం ప్రారంభమయింది. ఆంధ్రఅసెంబ్లీ సమావేశంలో కూర్చున్న పదవుల రాయుళ్ళకు కాళ్లు వణకడం ఆరంభించాయి.

కాంగ్రెసు, లోక్, ప్రజాసోషలిస్టు పార్టీల నాయకులు తెరవెనుక జరుపుతున్న కుట్రలను కమ్యూనిస్టు ప్రతినిధులు బట్టబయలు చేయడంతో మంత్రి పదవులు పంచుకున్న పెద్దలు "కన్నములో పట్టుబడిన దొంగలవలెబయట పడిపోయారు.

ఇప్పటి రాజీ చేరాల ప్రకారం ఆంధ్ర మంత్రివర్గంలో నూటికి 40 వంతులు పదవులు, ముఖ్యమంత్రిత్వమూ ప్రకాశం పంతులుగారి ప్రజాసోషలిస్టు పార్టీకి యిచ్చునట్లు ఒడంబడిక కుదిరిందట. మొత్తం 15 గురు మంత్రులుంటారట. అందులో 6 గురు ప్రజాసోషలిస్టులు, 7 గురు కాంగ్రెసువారు, 2 గు లోక్‌పార్టీవారూ వుంటారట. ప్రకాశం పంతులుగారికి ముఖ్యమంత్రి పదవి ఖచ్చితంగా వాగ్దానం చేయబడిన తరువాతనే కర్నూలును రాజధానిగా చేయడానికి శ్రీ వారు అంగీకరించారని కూడా తెలుస్తోంది.

లోక్‌పార్టీలో గాలు లచ్చన్నగారికి, తిమ్మారెడ్డిగారికి చెరొక మంత్రి పదవి దొరకడం ఖాయమంటున్నారు. అందుచేతనే లోక్‌పార్టీ ప్రతిపాదనగా వచ్చిన తిరుపతికి తిరుక్షేత్రం అయినప్పటికీ వారింత ఆవేశంతో కర్నూలును బలపరుస్తున్నారని తెలుస్తోంది.

కోతి వడ్రంగం

శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారి తీవ్ర విమర్శన తరువాత తిమ్మారెడ్డిగారికి గంగిగ్లిత్తాయి. తాను సర్కారు ప్రజలను అలా అనలేదని తప్పించుకోవాలని చూశారు. శ్రీబాగ్ ప్యాక్టులోవున్న హక్కులను రాబట్టాలనే వుద్దేశ్యంతో మాత్రమే "పాలిత్వని ఆవును కాళ్ళు కట్టి పితికినట్లుగా" తీసికోవాలన్న ఉదాహరణ చెప్పానని సమర్థించుకోబోయారు. కాని యీ మాటలే వారి నోరాన్ని రుజువు చేశాయి. అందుచేత తిమ్మారెడ్డిగారి వాదనను అందరూ అసహ్యించుకున్నారు.

ఇంతటితో ఆగకుండా తిమ్మారెడ్డిగారు కృష్ణాజిల్లాలో కంటే కర్నూలులోనే "ఎక్కువ భూసీలు జరిగాయనీ" అందుచేతనే కర్నూలులో రాజధానిని పెట్టాలని తాము కోరుకున్నామని చెప్పుకున్నారు. ఈ మాటలు రాలవక్ర బుద్ధిని ప్రదర్శించినందున అందరూ ఆయన హేళన చేయసాగారు.

దీనికి తోడు ఆయన ఉపన్యాసం మధ్యలో మైక్రోఫోనుఆగిపోయినపుడు శ్రీ సి. వి. కె. రావుగారు ఛలోక్తి విసిరారు. 'సభ్యుడు పెబుకున్న అబద్ధాలను మైక్ కూడా సహించలేకపోయింద'న్నారు. దానితో తిమ్మారెడ్డిగారికి పెత్తెత్తి "కమ్యూనిస్టుల దుర్మార్గాలను సహించలేకమైక్ ఆగిపోయింద'న్నాడు. ఏతే తిమ్మారెడ్డి వుపన్యాసం చెప్పేటపుడు ఎందుకు మైక్ ఆగిపోవలసి వచ్చిందో నిరూపించలేకపోయినందున "శేషం కోపేన" పూరయేత్ అనిపించింది.

ప్రజాసోషలిస్టుల రాజీనామాలు

విజయవాడ, గుంటూరు, బందరు, కైకలూరు, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్టణం, వగైరా పట్టణాల నుండి కాంగ్రెసు - ప్రజాసోషలిస్టుల ఒడంబడికను తీవ్రంగా విమర్శించుతూ టెలిగ్రాములు వరుసగా వస్తున్నాయి. దీనితో ప్రజాసోషలిస్టు శాసన సభ్యులలో కలవరం బయలుదేరింది. తామంతా కాంగ్రెసు వ్యతిరేక కార్యక్రమంపైఎన్నికలలోజయంపొందామనీ, తమను గెలిపించిన ప్రజలకు దూరమవుతున్నామనీ, ప్రకాశం పంతులుగారు తమ పార్టీని భూరదలో దించారనీ బాధపడుతున్నారు.

విజయవాడ చైర్మన్ డాక్టరు చలపతిరావు, భూపతిరాజు సుబ్బాతాతరాజు గార్లుప్రజాసోషలిస్టుపార్టీకి రాజీనామా నివ్వడం యిచట కల్లోలం కలిగించింది.

ప్రకాశం పంతులుగారి గాభరా పడుతున్నారు. కాని "బురదలోకి దిగజారడం సులభమయినట్లుగా" బయటపడి కడుక్కోవడమంత తేలికకాదు గదా!

శ్రీబాగ్ ప్యాక్టును తాను గౌరవించనని ప్రకాశంగారు చెప్పడమూ, కర్నూలు తీర్మానాన్ని ప్రతిపాదించిన విశ్వనాథంగారు విశాఖపట్నం గొప్పతనాన్ని కీర్తించడమూ, పుల్లారెడ్డిగారు రహస్యాన్ని కుండపగులగొట్టినట్లు బయటపెట్టడంతో రాయలసీమ శాసనసభ్యులకు కనువిప్పు కలిగినట్లయింది. చివరకు రాయలసీమకు జరగబోయేదేమీ లేదా? అనే సందేహంలో పడ్డారు.

ఏమైనప్పటికీ తామంతా మంతనాలాడి, పదవుల పంపకంలో రాజీ పడినందువల్ల యిచ్చుమొచ్చినట్లుగా ప్రవర్తించవచ్చునని ఆశించిన కాంగ్రెసు, లోక్, ప్రజా సోషలిస్టు నాయకులు చిక్కుల్లో పడ్డారు. తమ రహస్యపు ఒడంబడికలు బయటపడి పోయాయి. తమను బలపరచే ప్రజానీకంకూడ కర్నూలు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించుతున్నారని స్పష్టమవుతోంది.

అందుచేత లోక్‌పార్టీలో పడ్డ యిరువర్గాల కొట్టుకులాటలు జరుగుతున్నాయి. ప్రజాసోషలిస్టులు తీవ్రంగా కొనసాగితే వీరి కుట్రలు పటాపంచలయి తీరుతాయి. ప్రజాస్వామ్యాన్ని 'అమలు జరిపించుకోవచ్చునని' ఆశలు కన్నించుకున్నాయి.

ప్రజాభిప్రాయాన్ని నిరసిస్తే ఆంధ్రజాతి క్షమించబోదు

రాజధాని సమస్యపై శాసన సభ్యులకు బందరు పౌరుల హెచ్చరిక

బందరు, జూన్ 2

కర్నూలును రాజధానిగా ప్రతిపాదించిన కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు నాయకుల వైఖరికి తీవ్రనిరసన తెలుపుతూ బందరు కాంగ్రెసువాదులు, ప్రజాసోషలిస్టులు, డాక్టర్లు, లాయర్లు, వర్తకులు తదితర పురప్రముఖులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ప్రకటన చేసినవారిలో కాంగ్రెసు ప్రముఖులు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రి, సోషలిస్టుపార్టీ ప్రముఖులు శ్రీమతి దుర్భ్ర సరస్వతీదేవి, శ్రీ నరసింహారావు, డాక్టర్ వెంకట్రామశాస్త్రి, మరి పదిమంది ప్రముఖ లాయర్లు, వర్తకులు ఉన్నారు.

కర్నూలును రాజధానిగా చేయాలనే ప్రతిపాదనను వీరు తీవ్రంగా ఖండించారు. ఆంధ్ర శాసన సభ్యులందరినీ విజ్ఞప్తిచేస్తూ కర్నూలును నిరాకరించాలని తెలిపారు.

పార్టీ రాజకీయాలకు, స్వార్థాలకు తావీయకుండా ఆంధ్ర ప్రజాభిప్రాయానికి అనుగుణ్యంగా విజయవాడలోనే రాజధాని నెలకొల్పాలని హెచ్చరించారు.

ఆంధ్ర శాసన సభ్యులు రాజధాని విషయంలో తమ కర్తవ్యం నిర్వహించకపోతే, ప్రజలు క్షమించరని కూడా హెచ్చరించారు.

ఆంధ్రశాసన సభ్యుల సంఖ్య

మద్రాసు, మే 31

ఆంధ్ర అసెంబ్లీ సభ్యుల సంఖ్య రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లలో వలె పార్లమెంటు సభ్యుల సంఖ్యకు 8 రెట్లు వుండాలని ఐక్యప్రజాసంఘటన ఆంధ్ర శాసనసభ్యులు నేటి సమావేశంలో తీర్మానించారు. ఎట్టి పరిస్థితులలోను పార్లమెంటు సీట్లకు ఏడింతలకు తగ్గరాదన్నారు. సమావేశానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ ఆందోళన సందర్భంలో పెట్టుబడిన కేసులన్నిటినీ ఉపసంహరించుకోవాలని ఈ మహాదాశయ సాధనలో అసువులు గోల్పోయిన మృతవీరుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ, మరొక తీర్మానం చేశారు.

ఆంగ్లో - ఈజిప్షియన్ సంప్రతింపులు

కైరో, జూన్ 1

సూయజ్ కాలువ సమస్యపై ఆంగ్లో - ఈజిప్షియన్ సంప్రతింపులు, ఎయిడెర్ రాజీ పట్టాభిషేకోత్సవం తర్వాతనూ, కంజానీ అంతిమమూ ప్రారంభమవుతాయని భావించుతున్నారు.

జాన్ ఫాస్టర్ డల్లెస్, నెహ్రూలు ఈజిప్ట్ వచ్చాక సంప్రతింపుల విషయంలో ఆశాభావం హెచ్చిందట.

ఇండియాతోసహా ఏదేశం సేనల్నీ అడుగుపెట్టనివ్వం

కొరియా విదేశాంగమంత్రి ప్రలాపాలు

పూసాన్, జూన్ 1

"యుద్ధఖైదీల పర్యవేక్షణకై దక్షిణ కొరియాలోకి ఏవిదేశ సేనలైనారాదలచుకుంటే, అడుగడుగునా మాతో యుద్ధం చేసి మరీముందుకు సాగవలసిఉంటుంది. ఇండియా సేనలను కూడా ప్రతిఘటిస్తాము" అని దక్షిణకొరియా విదేశాంగమంత్రి, తాత్కాలిక ప్రధానీ అయిన ప్యున్-యుంగ్ టాయ్, నేడు పత్రికా విలేఖరులసమావేశంలో స్పష్టంచేశాడు.

మొన్న నొకవోట ఈయన ఇలాగే మాట్లాడాడని పత్రికలలో పడింది. దానిమీద అమెరికాలో దుమారం రేగింది. వెంటనే, నిన్న దక్షిణకొరియా ప్రభుత్వ ప్రతినిధులు, "అదంతా ఆయన తమాషాకు అన్నాడుగాని నిజంకాదు. మా ఆహ్వానం ఒక్క జపోస్లోవేకియా, పోలెండుల విషయంలోనే. మా మిత్ర దేశమైన ఇండియాను మేము ఎన్నటికైనా ప్రతిఘటిస్తామా?" అని విలేఖరులతో అన్నారు.

ఈ వేళ, ఇండియా సేనలనుగాని మరే దేశ సేనలనుగాని రానివ్వమని ప్యున్ టాయ్ ఖచ్చితంగా చెప్పాడు.

దక్షిణకొరియాప్రభుత్వం త్వరలోనే ముఖ్యమైన ప్రకటన ఒకటి చేస్తుందన్నాడు.

రాధాకృష్ణ విషిన్‌స్కీ సమావేశం

న్యూయార్క్, జూన్ 1

మాస్కోకు మూడవ తేదీన ప్రయాణ మవుతున్న వి. రా. స. శాశ్వత ప్రతినిధి అండ్రే విషిన్స్కీ లేదు శ్రీ రాధాకృష్ణన్‌ను ఎస్సెక్సు భవనంలో కలుసు కొంటారు. విషిన్స్కీ కోరికపైనే ఈ సమావేశం జరుగుతోంది.

ఈ సమావేశం లాంఛన మర్యాదల కోసమేగాదనీ, దీనికి మరింత ప్రాముఖ్యత ఉందనీ అభిజ్ఞ వర్గాలంటున్నారు.

లక్నోలో పోస్టల్ సమ్మె

లక్నో, జూన్ 1

లక్నో జనరల్ పోస్టాఫీసులో బట్వాడాశాఖకు చెందిన 200 మంది వైరాయింపుసమ్మె సాగించిన ఫలితంగా బట్వాడా పూర్తిగా నిలిచిపోయింది.

ఆదివారం తర్వాతవచ్చే ఉత్తరాల కట్టల బరువు హెచ్చుగా ఉన్నందున అసమ్మతిగా ఈ సమ్మెచేశారు.

బట్వాడా శాఖవారు మామూలుగానే ఆఫీసుకు వచ్చారట. కాని ఉత్తరాలను ఆయా వార్డులకు విభజించిన తర్వాత బయటికి వెళ్ళకుండా మళ్ళీ మళ్ళీ వాటిని సర్దుకుంటూ కూర్చున్నారు.

రెండవ బట్వాడా జట్టు రావడానికి ప్రయత్నించగా వారిని లాగి వేశారు. వారిని బెదరించారు కూడా.

సెంట్రల్ పోస్టాఫీసుచుట్టూ సాయుధ పోలీసులు కాపలా కాస్తున్నారు.

పోస్టులు అధికారుల రాజీ ప్రయత్నాలు విఫలమయ్యాయి. పోస్టుమాస్టర్ జనరల్ ఇది "అక్రమ సమ్మె" అని అన్నాడు. సమ్మె చేసిన వారిపై ఎట్టి చర్య తీసుకోమని వ్రాత పూర్వకంగా హామీ ఇయ్యవలసిందిగా కోరిన కోర్కెను పోస్టు మాస్టర్ జనరల్ నిరాకరించాడు.

విజయవాడే రాజధాని

సత్తెనపల్లి తాలూకా యువజనసంఘ తీర్మానం

సత్తెనపల్లి, మే 30.

విజయవాడలోనే ఆంధ్ర రాజధానినిఏర్పాటుచేయాలని, రాయలసీమలో హైకోర్టు నెలకొల్పాలని కోరుతూ మే 30 వ తేదీన జరిగిన సత్తెనపల్లి (గుంటూరు) తాలూకా యువజన ఆర్గనైజింగ్ కమిటీ సమావేశంలో తీర్మానించబడింది.

జగ్గయ్యపేట పంచాయితీబోర్డు తీర్మానం

ఆంధ్ర రాజధానిగా విజయవాడనే ఎన్నుకోవాలని, అవంతపురంలో హైకోర్టు స్థాపించాలని శాసన సభ్యులను ఆదేశిస్తూ జగ్గయ్యపేట (కృష్ణా) పంచాయితీబోర్డువారు మే 30 తేదీన సమావేశమై తీర్మానించారు. తీర్మానం కాపీలు శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి తరిమెల నాగిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గొట్టు లచ్చన్నగార్లకు తంతి ద్వారా పంపబడినవి.

విద్యార్థులందరూ టెలిగ్రాములు పంపండి

సప్లిమెంటరీ లిస్టులు ప్రకటించాలని కోరుతూ

గుంటూరు, జూన్ 2.

ఆంధ్ర యూనివర్శిటీ సిండికేట్ సమావేశం మద్రాసు డైరక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ ఆఫీసులో 6వ తేదీన జరుగుతుంది.

ఈ సందర్భంలో సప్లిమెంటరీలిస్టులు ప్రకటించవలసిందని కోరుటకు ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ రాయబారవర్గం వెడుతోంది. స్కూలుఫైనల్, ఇంటర్ మీడియేట్, డిగ్రీ పరీక్షా ఫలితాలకు సప్లిమెంటరీ లిస్టులను ప్రకటించాలని కోరుతూ 4 న ఈ బృందం ఎడ్రసుకు రాష్ట్రమంతటనుండీ టెలిగ్రాములు పంపాలని విద్యార్థులను, ఉపాధ్యాయులను, శ్రేయోభిలాషులను రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ కోరుతోంది.

ఎడ్రసు: ఆంధ్ర యూనివర్శిటీ సిండికేట్, కేరాఫ్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ ఆఫీసు, నుంగంబాక్కం, మద్రాసు.

కాన్పూర్‌లో యాబదివేల రూపాయల విలువగల కలప ఆడితీ అగ్నిప్రమాదంలో సర్వనాశన మైంది.

విజయవాడ మునిసిపాలిటీ

నిర్మితమైన ఫారములమీద వ్రాయబడిన సీల్డు టెండర్లు యీ క్రింద కనబరచిన పనుల నిమిత్తమై యీ క్రింది వారికి 10-6-53 తేదీ ఉదయం 11 గంటలలోపుగానాని అంతకు ముందుగానాని అందునట్లు కోరబడుచున్నవి. అదే రోజు మధ్యాహ్నం 11-30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో యీ క్రింద వారి చేత టెండర్లు తెరువబడును. టెండరును అంగీకరించుటకు ఏ టెండర్లనైనా లేక అన్నింటిన

హైద్రాబాద్‌ను విభజించి భాషారాష్ట్రాలు నిర్మించాలి

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

సికింద్రాబాద్, జూన్ 2

"హైద్రాబాద్ రాష్ట్రంలోని మూడు భాషాప్రాంతాలను, వాటిని ఆనుకొని వున్న ఆ యా భాషా ప్రాంతాలతో కలిపివేయాలి" — అని నేడు శ్రీ రామానందతీర్థ అధ్యక్షతన క్రింద జరిగిన హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

నేడిచ్చట జరిగిన హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. అగర్వాల్ ప్రత్యేకాహ్వానంమీద పాల్గొన్నారు. వారి ప్రత్యక్షంలో రాష్ట్ర విభజన సమస్యను చర్చించి, త్వరలో ఏర్పరచబడగల ఉన్నతాధికారసంఘానికి ఈ సమస్యపై నివేదికను తయారుచేసి సమర్పించేటందుకు ఒక ఉపసంఘాన్ని నియమించవలసిందని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి ఈ సమావేశం ఒక సూచనచేసింది.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అంగీకరించిన ఇండియా ప్రభుత్వాన్ని, స్వరాష్ట్రాన్ని సంపాదించిన ఆంధ్రప్రజలను అభినందిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఈ విధంగా తీర్మానించింది.

"నాల్ నగర్‌లో జరిగిన కాంగ్రెసు మహాసభ రాష్ట్ర పునర్నిర్మాణం జరపవలసిన చేసినతీర్మానానికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణం మొదటిమెట్టు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగాక రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం ఉన్నతాధికార సంఘాన్ని నియమించడానికై ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు, మే 16 – 52 న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానానికీ ఈ కమిటీ హర్షం తెలుపుతూంది.

"ఉన్నతాధికార సంఘాన్ని ఇంకా త్వరలో నియమించి, సాధ్యమైనంత త్వరలో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు ఒక విధానాన్ని తయారుచేసి, అమలు జరిపించాలని ఈ కమిటీ ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూంది.

మూడు భాషాప్రాంతాలతో ఏర్పడిన హైద్రాబాద్ రాష్ట్రానికి దక్షిణ భారతంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అత్యవసరం. నాసల్ నగర్ తీర్మానంలో స్పష్టపరచబడిన అనేక కారణాల మూలంగా, ఈ ప్రాంతాలను, ఆనుకొని వున్న ఆయా భాషాప్రాంతాలతో కలిపివేయవలసి వుందని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అభిప్రాయ పడుతూంది. ఈ విషయాన్ని అమూలం పరిశీలించి, అవసరమైన విషయాన్ని సంగ్రహించి, ఉన్నతాధికార సంఘం ముందుంచేటందుకై ఒక ఉపసంఘాన్ని నియమించేటందుకు ఈ కమిటీ కార్యవర్గానికి అధికారం ఇస్తూంది.

"రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం దేశ వ్యాప్తప్రాముఖ్యతగలది గనక, అంతిమ నిర్ణయాధికారాలు ప్రజలకు వుండాలి. పరస్పర సద్భావం, సహకారంద్వారా ఆరాష్ట్రనిర్మాణం జరగాలి.

"అందుచేత ఈ సమస్యను నిర్మాణాత్మక మయిన పద్ధతిలో 53, మే 16న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానం మేరకు కట్టుబడి పరిష్కరించేటందుకు ప్రయత్నించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అన్నివర్గాల ప్రజలను అభ్యర్థిస్తూంది."

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం జరుగుతుంది

హైద్రాబాద్, జూన్ 2

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ తీర్మానాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ కాంగ్రెసు కార్యదర్శి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం జరుగుతుందనీ, ఆ కార్యక్రమంలో భాష ఒక్కటే ప్రాతిపదికగా తీసుకోబడదు కనక వానిని భాషారాష్ట్రాలనలేమని అన్నారు.

ఇరాక్‌లో మార్షల్ లా రద్దు

బాగ్దాద్, జూన్ 2

త్వరలోనే ఇరాక్‌లో మార్షల్ లా రద్దుచేయబడుతుందని, సెన్సార్‌షిప్ రద్దుచేయబడుతుందని ఇరాక్ ప్రధాని తెలియచేశారు.

గత నవంబరులో ఈ రెండునిస్సంధాన్లు జారీచేయబడినాయి. ఎన్నికల కార్యక్రమ విషయమై విద్యార్థులు అసంతృప్తి వెలిబుచ్చిన ఫలితంగా చెలరేగిన ఆందోళనా సందర్భంలో ఈ నిషేధాజ్ఞలు చేయబడినాయి. ఆ అల్లరులలో పదిమంది చనిపోయారనీ, 100 మంగి గాయపడ్డారనీ అనధికార వార్తలు తెలియచేశాయి.

'సి' తరగతిరాష్ట్రాల భవిష్యత్తు

—:o:—

భాషారాష్ట్ర విచారణ సంఘంవారు నిర్ణయిస్తారని శ్రీ అగర్వాలా వివరణ

హైద్రాబాద్, జూన్ 2

భాషారాష్ట్ర నిర్మాణ సమస్యను పరిశీలించడానికి ప్రభుత్వం నియమించబోయే విచారణ సంఘంవారు "సి" తరగతి రాష్ట్రాలు ఉండాలా అక్కర లేదా అనే విషయాన్ని గురించి కూడా ఆలోచిస్తారని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. అగ్రవాల్ నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ అన్నారు.

ఆరువందల చిల్లర సంస్థానాలనూ పాతళం నున్నవాటితో లీనంచేయడం, "బి" తరగతి రాష్ట్రాలుగా నిర్మించడం మూలంగా "సి" తరగతి రాష్ట్రాలు ఆవిర్భవించాయి అని ఆయన అన్నారు.

ఏర్పడబోయే భాషారాష్ట్ర విచారణసంఘం స్వరూపాన్ని వివరిస్తూ, ఈ సంఘం ప్రజావిశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తులతో నియమించ బడుతుందని, పంచవర్ష ప్రణాళికను తయారుచేసినట్లే భాషారాష్ట్ర నిర్మాణానికి కూడా సమగ్ర ప్రణాళికను తయారు చేస్తారని శ్రీ అగ్రవాల్ అన్నారు.

భాషారాష్ట్రాల నిర్మాణం జరిగిన తర్వాత మళ్లీ ఏ తగాదాలూ తలెత్తకుండా వుండేరీతిగా ప్రభుత్వంచూస్తుందని, ఉదాహరణకు ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలను కున్నప్పుడు బళ్ళారి సమస్య అసలు ఆలోచనకే రాలేదని, శ్రీ అగ్రవాల్ అన్నారు.

ఆయనింకా ఇలా అన్నారు:

భాషారాష్ట్రాలు నిర్మించేప్పుడు ఒక్క భాషనే కాకుండా ఆర్థిక స్థిరత్వాన్ని కూడా ఆలోచిస్తారు. విచారణ సంఘంవారు ప్రణాళికలో పెద్ద మార్పు లేమీ లేకుండానే ప్రభుత్వం వానాన్ని అమలుజరుపుతుంది.

హైద్రాబాదు భవితవ్యాన్ని గురించి ప్రశ్నించగా భాషారాష్ట్ర విచారణ సంఘంవారు హైద్రాబాదు ప్రజల అభిప్రాయాలను మన్నించడం సహజం అన్నారు. అయితే అంతిమ నిర్ణయం చేయడంలో అనేక చిక్కులు వాటిల్లుతాయని వాటన్నిటినీ జాగ్రత్తగా ఆలోచించనిమీదనే ఏనిర్ణయమైనా జరుగుతుందని అగ్రవాల్ అన్నారు.

బళ్ళారి ప్రస్తావనతెచ్చి సరిహద్దు నిర్ణాయక సంఘంవారు ప్రభుత్వ నిర్ణయానుసారం సరిహద్దులను సరిదిద్దుతారేకాని మద్రాసు బళ్ళారిసమస్యలను మళ్ళీ తివ్వి పైకెత్తరని ఆయన స్పష్టపరిచారు.

అంతకుముందు హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలో ప్రసంగిస్తూ ఉద్రేకపూరిత ప్రదర్శనాలవల్ల పనులేమీ జరగవని అన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు గారిఆమరణానంతరం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించడం కాకతాళీయంగా నేకాని ఉపవాసాలకు, ఉద్రేకాలకు లొంగికాదు అనికూడా ఆయన అన్నారు.

రాజకీయ బాధితులకు భూములు

నియమావళిలో సవరణలు

మద్రాసు, జూన్ 2

రాజకీయ బాధితులకు లోగడ యిచ్చిన భూముల విషయమై ప్రభుత్వము కొన్ని కొత్త నియమాలను ప్రకటించింది.

లోగడ భూములు పొందిన రాజకీయ బాధితులకు ఆ భూముల పట్టాలు అందకపోతే అట్టి భూములపై హక్కు మాన్యం వారికుండదు. అయితే ఇలాంటి భూముల విషయంలో ప్రభుత్వం వ్యక్తులను బట్టి పునరాలోచన చేస్తుంది.

లోగడ భూములు పొందిన వారు పేదవారైనా లేదా ఆభూములపైవారు కొంతడబ్బు పెట్టినా ఆభూములువారికే వుంటాయి. కాగా ఆభూముల పూర్వ యజమానులు ఏమైనా మరుపు పెట్టి వుంటే ఆ మరుపును వీరు చెల్లించాల్సి వుంటుంది. భూములపై పెట్టుబడి పెట్టుకున్నవారు ఆభూములను 15 ఏళ్ళ పాటు అనుభవించిన తర్వాత తిరిగి భూమి ప్రభుత్వానికి సంక్రమిస్తుంది.

స్టేట్స్ కౌన్సిల్ సమావేశం

ఆగస్టు 17 న ఆరంభం

న్యూఢిల్లీ, జూన్ 2

స్టేట్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఆగస్టు 17 సోమవారంనాడు ప్రారంభించేటానికి రాష్ట్రపతి నిర్ణయించారు.

నిర్వాసితులపై పోలీసు లాఠీ చార్జి

అహ్మదాబాద్, జూన్ 2

ఇక్కడకు సుమారు అయిదు మైళ్ళ దూరంలోవున్న ఎల్లిస్ బ్రిడ్జ్ అనే నిర్వాసితుల స్థలిలో పోలీసులు నేడు ఆరుసార్లు లాఠీచార్జీ చేశారు.

మొన్నటి రోజున పోలీసులు బలవంతంగా 350 మంది నిర్వాసితులను ఇళ్ళనుంచి తరలగొట్టారు. ఈ చర్యను నిరసనగా నేడు నిర్వాసితులంతా హర్తాలు చేసి ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపును చెదరగొట్టడానికి పోలీసులు ఆరుసార్లు లాఠీలు ప్రయోగించారు. తత్సంబంధంగా పదిమంది స్త్రీలు, పిల్లలుసహా 30 మంగి గాయపడ్డారు.

ఈ సందర్భంలో అఖిల భారత నిర్వాసిత హరిజనసంఘ కార్యదర్శి జీవనలాల్ చౌహాందాసును, సర్దార్ నగర నిర్వాసిత పంచాయతీ అధ్యక్షుడు ధనమల్ తారాచందతో సహా 50 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

అనాథాలయంలో జనాభా ఎక్కువైనందున వారికి వసతి చూపేందుకై నిర్వాసితుల ఇళ్ళు కాళీ చేయించవలసి వచ్చిందని వారు నయాన వినకపోయినందున యీ పద్ధతి అవలంబించవలసి వచ్చిందని ప్రభుత్వం వారొక ప్రకటన చేశారు.

ఈ అరెస్టులు లాఠీ చార్జీలకు నిరసనగా అహ్మదాబాదు సింధీవర్తకులంతా హర్తాల్ చేశారు.

వార్ధా, జూన్ 2

సుప్రసిద్ధ గాంధేయ అర్థశాస్త్రవేత్త శ్రీ జె. సి. కుమారప్ప అఖిలభారత సర్వసేవాసంఘానికి, "గ్రామోద్యోగ పత్రిక" సంపాదకత్వానికి రాజీనామా యిచ్చారు. ఈ రాజీనామా అనారోగ్య కారణంగానని తెలుస్తున్నది.

'మంత్రిపదవుల కోసం ఈ ఉచ్చులోచిక్కుకోకండి!'

విశాఖ, శ్రీకాకుళంజిల్లా శాసన సభ్యులకు శ్రీ కోడుగంటి గోవిందరావు హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

గాబట్టి కర్నూలు అన్నారు. ఆంధ్ర రాష్ట్రం అంటే గుంటూరు, కృష్ణా అల్లాటేనా? వైకిమాత్రం ఆంధ్ర అంతా ఒకటే నంటారు. రాయలసీమ అభివృద్ధికి రాజధాని అవసరం.

శ్రీ ఖండవల్లి కృష్ణారావు

శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు (స్వతంత్ర) కర్నూలు నూతనను వ్యతిరేకిస్తూ ఇలా అన్నారు.

"విజయవాడలో రాజధాని పెట్టవద్దు అని సి. పి. డి. ఎ. లు, అధికారులు కేంద్రానికి వ్రాశారట. అందువల్ల ఇప్పుడు జరుగుతున్నది పోలీస్ నిర్ణయం మాత్రమే. ఆంధ్రదేశం మొత్తం, పోలీసువారి నిర్ణయాన్ని ప్రజలు అంగీకరించరు. ఈ పరిస్థితులలో కాంగ్రెసు ప్రజా సోషలిస్టుల ఎస్తుగడలను ప్రజలు కనిపెట్టాలి.

శ్రీబాగ్ ఒడంబడిక పేరు చెబుతూనే అందులోని అన్ని అంశాలను అంగీకరించక రాజధాని మాత్రమే తీసుకుంటున్నారేమి? రాయలసీమలో ఆకలితో మనుష్యులు చనిపోతున్నారని నాగిరెడ్డి అసెంబ్లీలో చెప్పినపుడు అది ప్రచారమని రాజాజీ అన్నారు. ఆగోలు రాయలసీమ అభిమానులేమయ్యారు? (సిగ్గు, సిగ్గు)

వెనుకబడిన వారిని వెనక వేసుకుని రాజకీయంగా ముందు వచ్చిన ప్రజలను నాశనం చేయటం, అణచటం, బ్రిటిష్ వారిఎత్తుగడ. కాంగ్రెస్‌వారు ఇప్పుడదే విధానాన్ని అవలంబిస్తున్నారు."

భద్రాచల నియోజకవర్గ ప్రజా సోషలిస్టు సభ్యులు బాపన్న గారు మాట్లాడుతూ, ప్రధాని నెహ్రూ ప్రజలందరి అభిప్రాయం ప్రకారం రాజధాని నిర్ణయించాలని అన్నారని పేర్కొన్నారు.

"అందరి ఆమోదములేదు"

"ఈప్రతిపాదన అందరి ఆమోదాన్ని పొందడంలేదు. కర్నూలును అందరూ బలపరచటంలేదు. శాసన సభ్యులలో చాలమందిని నేను కలుసుకున్నాను. వారిలో అధిక సంఖ్యాకులు విజయవాడనే రాజధానిగా చేయాలని కోరుతున్నారు. (హర్షధ్వానాలు) బయట ప్రజలు మిక్కుల్ని గూడిస్తున్నారు. నవ్వుతున్నారు.

రాజధాని ఇల్లు లాంటిది. కర్నూలు అందరికీ అంగీకారం యోగ్యం కాదు. స్వేచ్ఛాఓటింగుకు అవకాశం ఇవ్వండి, ఎక్కువ మెజారిటీ ఏ సూచనకు వస్తే దానిని ఏకగ్రీవంగా ఆమోదిద్దాం.

శ్రీకోడుగంటి గోవిందరావుగారు (కమ్యూనిస్టు-అనకాపల్లి) ఇలాఉపన్యసించారు:

"40 సంవత్సరాల పోరాటం తర్వాత తీవ్ర ఆందోళనచేసి, ఆంధ్రరాష్ట్రం సాధించుకున్నాము. ఈసమయంలో ప్రజలు మనం ఏమి నిర్ణయం చేస్తామా అని చూస్తున్నారు. అన్ని పార్టీల వారమూ బోనులో వున్నాము కోటి రెడ్డిగారు, వరదారెడ్డిగారు రాయలసీమ ప్రజలతో ఐక్యత కావాలంటే, రాయలసీమ అభివృద్ధి కావాలంటే రాజధాని ఇవ్వరుంటున్నారు. రాయలసీమకు కావలసిన ప్రాజెక్టులు, విద్యస్థాపించని రాజధాని కాదు.

శ్రీబాగ్ ఒడంబడికలో అన్నిమాటలను తీసుకోక రాజధాని మాత్రమే గానిప్రకారం నిర్ణయించాలంటున్నారు. పేపర్లలో లాగా ప్రవర్తించడం చిత్తి అని పించింది. రాయలసీమలోకి కర్నూలుకన్న ముందు విశాఖ ప్రజలు తోడ్పడ్డారు. ఆరోజుగానే వ్యతిరేకించారు. మళ్ళీ విద్యాలయాన్ని పాత్రుకును తొలగించటం మూలంగా ఏర్పడిన విషఫలితాలను తిరిగి కొనితెచ్చుకోవద్దు.

తెలుగులు విడాయించుకుని మీరీ నిర్ణయం తీసుకున్నారు. మాండేలు ఇస్తామంటున్నారు. రాజధాని అంగడికి సంబంధించినది. ప్రజలు ఈ నిరంకుశత్వాన్ని సహించరు.

నెహ్రూ కోరింది శాసనసభ్యుల అభిప్రాయం కాని, ప్రజల అభిప్రాయం కాదని కొందరు అంటున్నారు. ఎవరి రీతులు తీసుకొని మీరు ఎన్నికయ్యారు? కర్నూలుకు నిర్ణయిస్తామని అభ్యర్థులు ప్రజలకు చెప్పారా?

కర్నూలులో రాజధాని వద్దని విశాఖ, శ్రీకాకుళం జిల్లాలనుండి తంతులు వస్తున్నాయి. వాటిని ఎవరు ఖాతరుచేయటంలేదు. తర్వాత ఎట్టి పరిణామాలు వస్తాయో ఆలోచించండి.

ప్రకాశంగారి కందు విగ్రహానికి పోలీసు కాపలా పెట్టవలసి వచ్చిందన్నవార్త విని నిరాశపడ్డాము. "ప్రకాశమే ప్రభు, ప్రజే ప్రకాశం" అని అన్నారు. ఇప్పుడా ప్రకాశంవిగ్రహాన్ని గ్రద్దలుగొట్టడానికి ప్రజలు ఉద్యుక్తులయ్యారంటే ప్రజాభిప్రాయం ఎలా వుందో ఆలోచించండి.

కర్నూలును నిర్ణయించడం ఆంధ్ర ఐక్యతకు తోడ్పడదు. తెన్నేటి విశ్వనాథంగారు మొదట విశాఖరాజధాని అన్నారు. పొట్టర్లతో కర్నూలును బలపరుస్తానని ఆయన చెప్పలేరు. విశ్వనాథంగారిని బలపరిచేవారే కర్నూలు వద్దని మాకు తంతులు పంపుతున్నారు.

ఉచ్చులో దిగవద్దు!

విశాఖ పట్టణంలో హైకోర్టు వస్తుందని, మంత్రి పదవులు లభిస్తాయని ఈ ఉచ్చులో నిగవద్దని విశాఖ, శ్రీకాకుళం శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. లోక్‌పార్టీని గెలిపించిన గురుతృష్ణం విశాఖ జిల్లాకు పట్టింది. తిరుపతి కావాలని లోక్‌పార్టీ కోరిందన్నవార్త వినగానే అక్కడి ప్రజలు విస్తుపోయారు. విశాఖ, శ్రీకాకుళం

శ్రీ కె. గోవిందరావు

జిల్లాలలో సభలు పెట్టి, తియపతిని, కర్నూలును సమర్థిస్తూ మాట్లాడి ప్రజలను ఒప్పించగలరా? అని అడిగిన వారిని ప్రశ్నిస్తున్నాను.

అడిగిన: నేను ఈ సమస్యపై రాజీనామా ఇస్తాను. కమ్యూనిస్టులను నాతో పోటీచేయమనండి. వారు గెలిస్తే నేను వారికి నిజాతంత్రపరంగా సాయం చేస్తాను. లేకపోతే వారు తామే ఎప్పుని అంగీకరించాలి.

మోటూరి హనుమంతరావు అడిగిన వారికేకాదు. అందరం రాజీనామాఇచ్చి మళ్ళీ ఈ సమస్యపై పోటీచేస్తాం.

అడిగిన: నేను సిద్ధమే.

గోవిందరావుగారు తన ప్రసంగాన్ని కొనసాగించుతూ లోక్ పార్టీ వాయకులు రాష్ట్రం వస్తుని కేంద్రానికి అర్జీ పంపలేదా అని ప్రశ్నించారు. వెలగపూడి రామకృష్ణ ఆంధ్రరాష్ట్రం వస్తుని, పనులన్నా నిధులు వస్తాయని అన్నారు. తెలుపుతూ తెల్పారు. తన ప్రస్తుత రాజీనామాన్ని నిదనాడకపోతే, విశాఖ శ్రీకాకుళం జిల్లాలలో కూడా రుడిని పెట్టుకు పోతారని హెచ్చరించారు. విజయవాడలోనే రాజధానికి అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు.

యల్. లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడుతూ, ప్రధాన సమస్య రాజధాని నిర్ణయం అయివుండగా, సభ్యులు ఎవరు నిర్ణయాలు చేయలేరు. భూములు లేనివారు ఎవరికి యున్నారు శ్రీకాకుళం, విశాఖ [illegible] పెట్టుకు [illegible] అయివున్నారో, రాయలసీమలో [illegible] పుండడానికి అక్కడి ప్రజలు అంగీకరించాలని, నిర్ణయాలు [illegible]

రాజధానిగా వుండడానికి సమ్మతించారని అన్నారు. "కర్నూలుకు 600 మైళ్ళ దూరంలో వున్న మేము ఈనూనెనకు అంగీకరించగలమా? ప్రజలు ఎలా అంగీకరించగలరో అన్నారు. డల్లాస్ వారు 8 గంటలలో కర్నూలు చేరుకోవచ్చు." అన్నారు.

అనంతరం సభవారు సలహాలకు లేనారు.

జూన్ 18 న రోజెన్‌బర్గు దంపతులకు ఉరి

న్యూయార్క్, జూన్ 2

జూలియస్ రోజెన్‌బర్గు ఎథెల్ రోజెన్‌బర్గుల మరణ శిక్షను జూన్ 18 వ తేదీన రాత్రి పది గంటలకు అమలు పరచవలసిందిగా, అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది.

రోజెన్‌బర్గు దంపతులున్న సింగ్ సింగ్ జైలు వార్డెన్‌తో శాస్త్ర 75 నిముషాలు చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నానని, ఫెడరల్ మార్షల్ విలియం ఆరెల్ తెలియజేశారు.

అమెరికా ఆటంబాంబు రహస్యాలను సోవియటుకు తెలియజేశారని నేరంమోపి రెండేళ్ళ క్రితం రోజెన్‌బర్గు దంపతులకు ఈ శిక్ష విధించింది ప్రభుత్వం.

ఆంధ్రయూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

విశాఖ, జూన్ 1

మార్చి – ఏప్రిల్ 1953 వ సంవత్సరంలో ఈ దిగువ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల ప్రొవిజినల్ జాబితా రిజిస్ట్రారుచే యీ దిగువ యివ్వబడింది.

బి. ఎస్. సి. (ఆనర్స్) డిగ్రీ పరీక్ష

పార్టు 1

కెమికల్ టెక్నాలజీ మెయిన్ (ఫిజిక్సు)

ప్రథమ శ్రేణి. 473 475 476 479.

ద్వితీయ శ్రేణి: 470 471 477 480.

తృతీయ శ్రేణి: 474 494.

469 472 478 సంఖ్యలుగల వారి ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.

పార్టు 2 ఫిజిక్సు (మెయిన్)

ప్రథమ శ్రేణి: 296 302 304 305 311.

ద్వితీయ శ్రేణి: 293 295 297 299 301 303 307 310 312 315 316

తృతీయ శ్రేణి: 294 298 300 306 313.

ఫిజిక్సు (సబ్సిడియరీ)

ప్రథమశ్రేణి. లేయ.

ద్వితీయ శ్రేణి: 380 382 384 386 387 456 457 464

తృతీయ శ్రేణి: 377 379 381 383 452 454 458 460 465 466.

ఈ ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి. 378 385 455 సంఖ్యలు.

ఎమ్. ఎస్. సి. డిగ్రీ పరీక్ష

ప్రథమ సంవత్సరానంతరం

అప్లైయిడ్ ఫిజిక్స

543 544 545 546 547 548 549 550 552 553 554 555 556, 557, 558.

జియోఫిజిక్సు - బ్రాంచి 1

మెటీయోరాలజీ - ఓషనోగ్రఫీ

కొత్త రెగ్యులేషన్లు

570 571 573 574 *577 *578 579 580

*మార్కులున్న సంఖ్యలు జర్మన్ భాషలో తప్పారు.

జర్మన్ అనువాదంలో మాత్రమే ఉత్తీర్ణులు: 572 576.

పాత రెగ్యులేషన్లు

లేవు

జియోఫిజిక్సు - బ్రాంచి 2

మెటీరియలజీ (భూమి గురించి)

591 592 593 594 595 * 596 597 598 *599 601 602 604.

* జర్మన్ భాషలో తప్పినవారు.

నేటి ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 3

విజయవాడ పట్టణంలో నేటి ఉష్ణోగ్రత 116 డిగ్రీలున్నది.

ఎలిజబెత్ రాణి పట్టాభిషేకోత్సవం

లండన్, జూన్ 2

ఈ వేళ ఉదయం సరిగ్గా 11 గం. 32 నిముషాలకు (మన టైము ప్రకారం సాయంత్రం 5 గంటల రెండు నిముషాలకు) రెండవ ఎలిజబెత్ రాణీ, వెస్టుమినిస్టర్ ఆబేలో పట్టాభిషిక్తురాలయింది.

"రాణీ చిరంజీవి యగుగాక!" అనే జయజయధ్వానాలూ, ఆలయ ఘంటా నినాదాలు, ఫిరంగిగర్జనలు, దిక్కులు పిక్కటిలనేస్తూండగా, కాంటర్బరీ ఆర్చిబిషప్, సరిగ్గా ఆవేళకు కిరీటాన్ని ఆమె తలపైనుంచాడు.

తదనంతరం రాణీ, బంగారుగుమ్మటాలతోనూ, మణిమయ కిరీటంతోనూ, దేవీప్యమానంగా ప్రకాశిస్తూ ఒకచేత రాజదండం, మరొకచేత కపోతాంచితదండం పట్టుకొని తీవిగానడుస్తూపోయి, బ్రిటిష్ సామ్రాజ్య స్వప్నసింహాసనాన్ని అధిష్ఠించింది. ఆ వెంటనే బిషప్‌లు, ప్రభువులు, రాజ కుటుంబీకులు ఒకరొకరుగావచ్చి ఆమె మూగు మోకరించి, ఆమెపట్ల విధేయతను ప్రకటించారు. వీరిలో మొదటివాడు ఆమెభర్త ఎడింబరో డ్యూక్.

తదనంతరం రాణి తన కిరీటాన్ని, రాజలాంఛనాలను పూజాపీఠంపద్ద సమర్పించి, తనభర్తతో కలసి ప్రార్థనగావించి, కాంటర్బరీ ఆర్చిబిషప్ దీవెనలందారు.

కామన్వెల్తు ప్రధానులు, సోవియట్ యూనియన్ మొదలైన దేశాల రాయబారులు, జపాను యువరాజు పట్టాభిషేకోత్సవంలో పాల్గొన్నారు.

తరువాత ఆమె సామంతబలగాలతో, సర్వలాంఛన సమన్వితంగా, బకింగ్‌హాం కోటకు తరలింది.

దారి పొడుగునా, రెండుప్రక్కలా చేరిన లక్షోపలక్షల ప్రజలు, రాజభక్తి పారవశ్యంతో జయ జయ ధ్వానాలు చేశారు.

ఇందిరా, నెహ్రూలు

ఆ ఊరేగింపులో భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, కుమార్తె ఇందిరా గాంధీతో సహా పాల్గొన్నారు. బకింగ్హామ్ కోటకు చెందిన ఒక శకటంలో వారిద్దరూ కూర్చున్నారు.

రాణీ, బకింగ్హామ్ కోటనుండి పట్టాభిషేకానికి వెస్టుమినిస్టరు ఆబేకి ఊరేగింపుగా వెళ్ళినప్పుడు కూడా, వీరిద్దరూ ఇలాగే వెళ్ళారు. అయితే, ఇండియా రిపబ్లిక్ దేశం కాబట్టి భారత పతాకం ఈ సందర్భంలో ప్రదర్శించలేదు.

రాణీ ప్రసంగం

పట్టాభిషేకానంతరం ఎలిజబెత్ రాణి తన సామ్రాజ్య ప్రజల నుద్దేశించి ఒక రేడియో ప్రసంగం చేశారు. ప్రపంచ మంతటా విస్తరించి ఉన్న తన సామ్రాజ్య ప్రజల ఆదరాభిమానాలు తనకున్నవనే విశ్వాసం తనకెంతో బలం చేకూర్చుతున్నదనింది. ప్రజల సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని అంది. బ్రిటిష్ రాజవంశపు సాంప్రదాయాలేగాకుండా, బ్రిటన్‌లో ఉద్భవించి, లోకమంతటా విస్తరించిన పార్లమెంటరీ పాలనలాంటి సత్సంప్రదాయాలే గాకుండా, కామన్వెల్తులాంటి సంస్థ ఉండడం కూడా తనకు కాలసిన శక్తినిస్తుందని తెలిపింది.

కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, దక్షిణ రొడేషియా, సింహళదేశ ప్రధానులు కూడా రేడియో ప్రసంగాలు చేశారు.

వివిధ దేశాల్లో ఉత్సవాలు

ఎలిజబెత్ రాణి పట్టాభిషేకం సందర్భంలో వివిధ దేశాల్లోని బ్రిటిష్ రాయబార కార్యాలయాల్లో ఉత్సవాలు, విందులు జరిగాయి.

ఢిల్లీలో రాష్ట్రపతి ప్రసాద్ విందు జరిపారు. కేంద్ర ప్రభుత్వ భవనంమీద బ్రిటిష్ పతాకము కూడా ఎగురవేశారు.

మాస్కోలో ఈ విందులో మాలెంకోవ్, గ్రోమికో, అడ్మిరల్ కుజ్నెట్సోవ్ మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు.

పైనా ప్రధాని, విదేశాంగ మంత్రి చౌ ఎన్ లై ఎలిజబెత్ రాణికి అభినందన సందేశం పంపారు. పెకింగులో జరిగిన విందులో విదేశాంగశాఖ ప్రముఖులు పాల్గొన్నారు.

మదరాసు, బొంబాయి, కలకత్తా కొలంబో మొదలైన మహానగరాల్లోని బ్రిటిష్ రాయబారకార్యాలయాలు, ప్రత్యేక విందులు, విందులు జరిగాయి.

పట్టాభిషేకం సందర్భంలో ప్రేమదానాలు

పట్టాభిషేకం సందర్భంలో లండన్‌లో, గ్రోక్కడిసగ్రామం 3062 మంది దెబ్బలుతగలడం, స్పృహతప్పడంజరిగింది.

బజారు ధరలు

విజయవాడ, జూన్ 3

(మధ్యాహ్నం గం. 1-0)

బంగారం ధరలు

మేలిమి:	పాట్లా	రు. 88-12-0
	తూసా	88- 0-0
	నవరసు	58- 4-0
కెండి:	100 తులములు	162- 0-0
	1 తులము	1-10-6

ధాన్యం ధరలు

24 నెంబరు	రు. 81- 8-0
వంకసన్నాలు	80- 4-0
12 నెంబరు	29- 0-0
అక్కుల్లు	28-12-0
కుసుమ	28-12-0
కొణామణి	28-12-0

బియ్యం ధరలు

24 నెంబరు	రు. 71- 0-0
వంకసన్నాలు	66- 0-0
12 నెంబరు	63- 8-0
అక్కుల్లు	63- 0-0
కుసుమ	63- 0-0
కొణామణి	63- 0-0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	రు. 63- 8-0
కందులు 240 పౌ॥	రు. 47- 0-0
నల్లపెసలు మాగాణి	,, రు. 55- 0-0
పచ్చపెసలు ,, 230 పౌ॥	53- 8-0
పచ్చపెసలు (మెట్టవి)	,, 70- 0-0
శెనగలు	59- 0-0
ధనియాలు 90 పౌ॥	32- 0-0
ఉలవలు	46- 0-0
ఆముదాలు	45- 0-0
పంచదార 229 పౌ॥ బస్తా	87- 4-0
బెల్లం మణుగు	7- 8-0
మిర్చి ,,	24- 8-0
పేరు శెనగ పప్పు 177 పౌ॥	79- 0-0
,, నూనె మణుగు	21- 9-0
,, కేక్ 160 పౌనులు	17-12-0
,, మడ్డిపిండి 160 పౌ॥	19- 0-0
కొబ్బరి కాయలు 1,000	158- 0-0
పొలకొల్లుని	125- 0-0
కొబ్బరి నూనె డబ్బా	32-12-0
పసుపు పుట్టి	180- 0-0
సంచులు 100	94- 8-0

NOTICE

Notice is hereby given to the Members of the above Company that a Genaral Body Meeting of the Company will be held at the Registered Office of the Company at Ksheerasagar Street, Vijayawada-2 on 12-7-53 (Sunday) at 3 P M. to consider the final dissolution of the Company after approving the final accounts

For Sri Saraswathi Motor Transport Co. Ltd (In Liquidation)

(Sd) Yalamanchili Ramaiah, Voluntary Liquidator

నగరంలో సినిమాలు 4—6—53

శ్రీ సరస్వతి — ఇన్‌స్పెక్టర్ (తెలుగు) — అంజలీదేవి, బాలచందర్, మన్మథం. మూడు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం — స్వర్గసీమ — భ